1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శనివారం | సెప్టెంబర్ 21 , 2024 | www.navatelangana.com

ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-మాడుగులపల్లి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను శుక్రవారం మండల కేంద్రంలో గల సెవెంత్ డే ప్రవేట్ పాఠశాల మైదానంలో ఎస్సై శోభన్ బాబు,ఎంఈఓ బాలాజీ నాయక్‌ప్రారంభించారు. విద్యార్థులు క్రమశిక్షణతో గెలుపు ఓటములను స్వీకరించాలని అన్నారు. బాలికల క్రీడలో అండర్ 14 కోకో,కబడ్డీ,వాలీబాల్ క్రీడలు జరుగుతున్నాయన్నారు. ఈ క్రీడల్లో సెలక్ట్ అయిన వారు జిల్లా స్థాయికి వెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి నోడల్ అధికారి వెంకటమ్మ,జెడ్పీహెచ్‌ఎస్ పాములపాడు పిడి ఎస్జీఎఫ్ కన్వీనర్ కే రవీందర్,జెడ్పీహెచ్‌ఎస్ కన్నెకల్ పిడి యుగంధర్ రెడ్డి,జెడ్పీహెచ్‌ఎస్ ఆగామోత్కూర్ పిడి కె.గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపగ్రహాల వినియోగం పై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని వనిపాకల గ్రామ జెడ్పీహెచ్‌ఎస్‌లో శుక్రవారం ఉపగ్రహాలను ఆకాశంలోకి ఎలా పంపిస్తారు, ఎలా లాంచింగ్ చేస్తారు అనే విషయాలపై ఎన్‌ఆర్‌ఎస్ సి రిటైర్డ్ జూనియర్ ఇంజనీర్ డాక్టర్ రఘువర్మ స్మార్ట్ బోర్డుపై విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాణాల శీనయ్య చారి, ఉపాధ్యాయులు దంతూరి సైదులు గౌడ్, గంపల రవీందర్ రెడ్డి ,చోల్లేటి నరసింహ చారి , కవిత, విజయ, మహేందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత క్రమంలో...
ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

- నెలవారి పనులను బట్టి నెలవారీగా నిధులు మంజూరు
- త్వరలో సొరంగం పనులు ప్రారంభం
- ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాజెక్టుల సమీక్షాసమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ-దేవరకొండ

ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, నల్లగొండ జిల్లాలోని ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టుకు నెలవారీగా క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి పూర్తి చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం అయన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు ,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్రస్థాయి ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు సాగునీరు అందించనున్న మన్నేవారిపల్లి వద్ద ఉన్న ఎస్‌ఎల్‌బీసీ సొరంగం అవుట్ లెట్‌ను పరిశీలించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమగ్ర సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రతినెలా 14 కోట్ల రూపాయలు అవుతాయని ఇరిగేషన్ శాఖ అధికారుల అంచనాల మేరకు ప్రతినెల క్రమం తప్పకుండా రూ.14 కోట్ల నిధులను ఆర్థిక శాఖ ద్వారా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.ఒక క్యాలెండర్ ను ఏర్పాటు చేసుకొని టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్‌ను సైతం పూర్తి చేస్తామని, భువనగిరి, నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, అచ్చంపేట నియోజకవర్గంలోని అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని చేపడుతామని తెలిపారు. నల్గొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. బ్రాహ్మణ వెల్లంల, ధర్మారెడ్డి కాలువ, పిల్లాయిపల్లి కాలువ, బునాదిగాని కాలువలను పూర్తి చేస్తామని చెప్పారు. ఆయా ప్రాజెక్టుల కింద పెండింగ్లో ఉన్న ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలకు సైతం ప్రాధాన్యత నిచ్చి పరిష్కరిస్తామన్నారు. నీళ్ల కోసం తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తి చేయడమే తమ ధ్యేయమన్నారు. ఎస్‌ఎల్‌బీసీకి సంబంధించిన మిషన్ రిపేరికి అమెరికాకి వెళ్లి బేరింగ్ తెచ్చేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. అంతేకాక రూ.42 కోట్లు తక్షణమే విడుదల చేశామనితెలిపారు. టన్నెల్ పనులను చేస్తూనే సాగునీరు వచ్చే లిఫ్ట్ ఇరిగేషన్లకు సంబంధించి ఆర్‌అండ్‌ఆర్, ఫారెస్ట్ క్లియరెన్స్‌లను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే నాగార్జునసాగర్ ప్రాజక్ట్ లెఫ్ట్ కెనాల్ లైనింగ్ పూర్తి చేయాలని, హై లెవెల్ కెనాల్ కు సంబంధించి భూసేకరణ, అటవీ భూముల అనుమతి వంటి వాటికి ప్రత్యేక అంచనాలను రూపొందించి పంపాలని ఇరిగేషన్ శాఖ అధికారులతో కోరారు. నక్కలగండి,ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వంటి వాటికి ఒకే ఫైల్లో ప్రతిపాదనలు పంపిస్తే తక్షణమే మంజూరు చేస్తామన్నారు. ఎస్‌ఎల్‌బీసీ ప్రపంచంలోనే అతిపెద్ద గ్రావిటీ కెనాల్ అని,నాలుగు లక్షల ఎకరాలకు నీరందించే ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆలస్యమై ప్రాజెక్టు వ్యయం 4000 కోట్లకు పెరిగిందన్నారు. తాము చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమంలో మిగిలిన 30,40 శాతం ప్రాజెక్టులన్నింటితోపాటు, గత ప్రభుత్వం చేపట్టిన వాటిని సైతం పూర్తి చేస్తామనితెలిపారు .

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనులకు సవరించిన అంచనాల ప్రకారం 4400 కోట్ల పెంచి శుక్రవారం జరిగే క్యాబినెట్ మీటింగ్ లో మంజూరు చేస్తామని ప్రకటించారు. సొరంగం పనుల కోసం అయ్యే ఖర్చును ఏజెన్సీకి సాధ్యమైనంత త్వరగా చెల్లిస్తామని, ఎట్టి పరిస్థితులలో ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టు ద్వారా 2027 సెప్టెంబర్ 20 నాటికి సాగు నీటిని అందిస్తామని తెలిపారు. ఇకపై డిండి ప్రాజెక్టుపై ప్రతివారం సమీక్షించాలని ఇరిగేషన్ సెక్రటరీని ఆదేశించారు. ఎస్‌ఎల్‌బీసీతో పాటు, డిండి ప్రాజెక్టును సైతం ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తామని అన్నారు . పెండింగ్లో ఉన్న అటవీశాఖ అనుమతులు తీసుకువచ్చేందుకు ఢిల్లీ స్థాయిలో చర్యలు తీసుకుంటామని ,ఈ విషయమై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని నల్గొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి ని కోరారు. నల్గొండ జిల్లాలో ఉన్న పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వ , బునాదిగాని కాలువలు గ్రావిటీ ద్వారా నీటిని అందిస్తాయని, ఈ మూడు కాలువల ద్వారా 365 రోజులు సాగునీరు అందించే అవకాశాలు ఉన్నందున వీటికి వెంటనే ఆమోదం ఇవ్వాలని ఉపముఖ్యమంత్రితో కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులకు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు.

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎస్‌ఎల్‌బీసీ హై లెవెల్ కెనాల్ కు సంబంధించి మరమ్మతులో ఉన్న 4 వ పంపును మూడు రోజుల్లో పూర్తి చేసి తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయసముద్రం ,బ్రాహ్మణ వెల్లంల కింద భూసేకరణకు సంబంధించి రూ.37 కోట్లు విడుదల చేస్తే రెండు నెలల్లో చెరువులన్నింటిని నింపుతామన్నారు. దీని ద్వారా కట్టంగూరు, నార్కెట్ పల్లి మండలాల్లో సుమారు 70000 ఎకరాలు చెరువుల ద్వారా పంటలు పండుతాయని తెలిపారు. ఏఎంఆర్పి శాశ్వత పరిష్కారం కాదని గతంలోనే తాను గుర్తించానని,అందుకే ఎస్ఎల్ బీసీ మాత్రమే శాశ్వత పరిష్కారంగా భావించి 2004లో మేనిఫెస్టోలో చేర్పించినట్టు చెప్పారు.

రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఓవర్ ఫ్లో అవుతున్నందున గొట్టిముక్కల, సింగరాజుపల్లి రిజర్వాయర్లను నిప్పుకోవచ్చునన్నారు. పిలాయిపల్లి కాలువ, బునాదిగాని కాలువ, ధర్మారెడ్డి కాలువలకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు.

నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ,డిండి ఇతర ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర స్థాయిలో ఫారెస్ట్ క్లియరెన్స్‌కు ప్రత్యేక అధికారిని నియమించాలని ఇరిగేషన్ శాఖ మంత్రికి సూచించారు దేవరకొండ నియోజకవర్గంలో కొత్తగా మూడు లిఫ్ట్ ఇరిగేషన్లు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు.

దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ నక్కలగండి ప్రాజెక్టు ఆర్‌అండ్‌ఆర్ లో మన్నె వారి పల్లి కింద ఇల్లు కోల్పోయిన వారికి ఇచ్చినట్లుగానే నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. పెండ్లిపాకల రిజర్వాయర్ కాలువ కింద రీ సర్వే చేయించి అర్హత ఉన్న వారందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఏర్పాటు చేయాలని కోరారు సింగరాజుపల్లి రిజర్వాయర్ కు సంబంధించి పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని నక్కల గండి కింద ప్రత్యామ్నాయ రోడ్డును ఏర్పాటు చేయాలని డిండి ప్రాజెక్టు కింద 400 కుటుంబాలకు పునరావాస కల్పించాలని కోరారు.

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా ఆయకట్టు చివరి భూములకు నీరు అందేందుకు మోటార్లను నియంత్రించాలని అప్పుడే చెరువులను నింపుకోవచ్చని అన్నారు.తుంగతుర్తి ,మద్దిరాల మండలాలలో సాగునీరు అందించేందుకు ప్రతిపాదించిన కేతిరెడ్డి కాలువ 50 ఏళ్లుగా ఎవరు పట్టించుకోలేదని, 13 కోట్ల రూపాయలు విడుదల చేస్తే కాలువ లైనింగ్ పూర్తిఅవుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తెలిపారు.

నాగార్జునసాగర్ శాసనసభ్యులు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫారెస్ట్ క్లియరెన్స్ ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సవరించిన అంచనాలను తయారు చేస్తున్నారని తెలిసిందని ,ఈ ప్రాంతంలోని రైతులు, గిరిజనులకు ఉపయోగపడే విధంగా నూతన ప్రతిపాదనలు ఉండాలని అన్నారు.

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అంతకుముందు చీఫ్ ఇంజనీర్ వి. అజయ్ కుమార్ నల్గొండ జిల్లాలోని ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు .అనంతరం ఉమ్మడి జిల్లాలో విద్యుత్ శాఖకు సంబంధించి సమస్యలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,ఎమ్మెల్సీ నర్సిరెడ్డి,రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్, నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ మాదావత్ సంతోష్, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, ఎస్ఎల్‌బీసీ నిర్మాణ సంస్థ జయప్రకాష్ పంకజ్ గౌర్, ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎస్‌ఎల్‌బీసీ సొరంగమార్గం
పూర్తిచేసేందుకు నిధులు కేటాయించాలి

- డిండిఎత్తిపోతల డీపీఆర్‌ను ఆమోదించాలి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం, మంత్రులకు వినతి

నవతెలంగాణ-దేవరకొండ

శ్రీశైలం సొరంగ మార్గం పనులు పూర్తి చేయడానికి తగిన నిధులు కేటాయించాలని, అలాగే డిండి ఎత్తిపోతల లిఫ్టు పథకం డీపీఆర్ ను ఆమోదించాలని, మూసీ సుందరీకరణకు నిధులు కేటాయించాలని కోరుతూ సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం శుక్రవారం శ్రీశైలం సొరంగ మార్గం పనుల పరిశీలనకు వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సాగునీటిపారుదల శాఖ మాత్యులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీశాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకరరెడ్డి, జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి అయిలయ్య, డబ్బికార్ మల్లేశం, బండ శ్రీశైలం, కూనిరెడ్డి నాగిరెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ, వి వెంకటేశ్వర్లు వారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం నల్గొండ జిల్లా ప్రాజెక్టులకు పూర్తికి అఖిలపక్ష సమావేశం పిలిచి తగిన నిధులు విడుదల చేయాలని కోరారు. డిండి ఎత్తిపోతల పథకంలో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణకు నిధులు కేటాయించాలని, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని, పూర్తి నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ లో ఉన్న ధరను భూమికి ఇవ్వాలని కోరారు. మూసి సుందరీకరణకు నిధులు కేటాయించి మూసి లో ఉన్న సిల్ట్ తోపాటు కుడి ఎడమ కాలువల రిపేర్లు చేసి షట్టర్లు బిగించాలన్నారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై ప్రతినెల సమీక్ష సమావేశాలు పెట్టి కాల పరిమితి నిర్ణయించాలని కోరారు. గత నెలలో సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం శ్రీశైలం సొరంగం, దిండి ఎత్తిపోతల పథకంలో నిర్మాణం జరుగుతున్న రిజర్వాయర్ల పనులను పరిశీలన చేసి ముఖ్యమంత్రి, సాగునీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డిలకు వినతి పత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. శ్రీశైలం సొరంగ మార్గం పనులు సత్వర పూర్తికి సుమారు రూ. 2200 కోట్లు కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వం 10ఎండ్లలో అరకొర నిధులు కేటాయించడం , తీవ్ర నిర్లక్ష్యం వల్ల ఎంతమాత్రం ముందుకు సాగ లేదన్నారు. పెండ్లిపాకల ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులను కేటాయించాలని కోరారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన డిరడి ఎత్తిపోతల పథకం యొక్క డీపీఆర్‌ను ఆమోదించి పనులు చేపట్టాలని కోరారు. దానికింద చేపట్టిన సింగరాజుపల్లి, గొట్టిముక్కల, చింతపల్లి, కిష్టిరాంపల్లి, శివన్నగూడెం రిజర్వాయర్ల డీపీఆర్‌ను ఆమోదించాలని, పర్యావరణ అనుమతుల కోసం లేఖ రాయాలని కోరారు. మూసీ ప్రాజెక్టులో నిలువ నీటి సామర్థ్యం పెంచుటకు, కుడి, ఎడమ కాలువల మరమ్మతులు (ల్కైనింగ్, పూడిక, షట్టర్ల నిర్మాణం) చేసేందుకు, పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుటకు నిధులు కేటాయించాలని కోరారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-నాంపల్లి



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని నల్లగొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆర్. దస్రు నాయక్ అన్నారు. శుక్రవారం నాంపల్లి జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలో తరగతుల నిర్వహణ ,విద్యార్థుల హాజరు నమోదు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి చర్చించారు. గ్రామీణ విద్యార్థులలో ప్రతిభకు కొదవలేదని, కష్టపడి చదివి తల్లిదండ్రులు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం డీఐఈఓను శాలువాతో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ముత్యం వెంకన్న రజనీకాంత్, శ్రీనివాస్, ముత్యాలు, సైదయ్య, సృజన్ కుమార్, సురేష్, ప్రసన్నలత, శైలజ, సమత తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల అలసత్వం వహించే సిబ్బందిని ఉపేక్షించేదే లేదు

- పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ శ్రీనివాస్

నవతెలంగాణ-శాలిగౌరారం

విధుల పట్ల అలసత్వం వహిస్తే సిబ్బందిని ఉపేక్షించేది లేదని డీఎంహెచ్‌ఎస్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలో అందుతున్న సేవలపై రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓపి రికార్డ్, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆస్పత్రిలోని అన్ని గదులను,పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ కాలనుగుణమైన వ్యాధులు ప్రబలుతున్న ప్రస్తుత తరుణం లో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం నకు తావులేకుండా మెరుగైన వైద్య సేవలాందించాలని కోరారు. ఈ ఆసుపత్రిలో కొంతమంది సిబ్బంది డ్యూటీకి సరైన టయానికి రాక, వైద్య సేవలు అందక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు సరైన టైంలో ట్రీట్మెంట్ అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు.. వైద్య సిబ్బంది చుట్టపు చూపుగా వచ్చి తమ ఇష్టానుసారంగ వ్యవహరిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇక నుంచి తాను ఈ ఆస్పత్రిపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. 24 గంటలు వైద్య సేవలు అందించేందుకు కావలసిన ఏర్పాట్లు చేస్తామన్నారు సిబ్బందికి షెడ్యూలు వారిగా డ్యూటీ వేస్తున్నామని తెలిపారు., డ్యూటీని సక్రమంగా నెరవేర్చని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో అన్ని రకాల మందులు రోగులకు అందుబాటులో ఉన్నాయన్నారు. స్టాఫ్ నర్సుల కొరత ఉన్నది వాస్తవమేనని పోస్టులు భర్తీ కాగానే అన్ని ఆస్పత్రుల్లో నియమిస్తామన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డిక్షయ వ్యాధి నివారణ జిల్లా అధికారి కల్యాణ చక్రవర్తి, మండల వైద్యాధికారి సూర్య శిల్ప తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-వేములపల్లి



మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి క్రీడా పోటీలను ఎస్సై డి.విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులకు క్రీడాలో ఉన్న నైపుణ్యాన్ని బయటికి తీయడానికి క్రీడలు అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. క్రీడలు మానసికోల్లాసానికి దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు. పోటీల్లో పాల్గనేందుకు మండలంలోని పాఠశాలల విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పిటిఆర్టి మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, రమేష్, లక్ష్మణ్ నాయక్ ,సత్యనారాయణ , మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుజాత, కేజీబీవీ ఎస్ఓ వసంత, పిడి లు దేవేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని ఊకోండి గ్రామానికి వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గం లేక ఇబ్బంది గురవుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే బీటీ రోడ్ల మంజూరుకు కృషి చేయగా శుక్రవారం ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ఫ్లెక్స్‌కి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మేడి నాగలక్ష్మి యాదయ్య మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. ఊకోండి గ్రామం నుండి తాళ్ల వెల్లంల రోడ్డు వరకు, పులిపలుపుల నుండి ఊకోండి ఎక్స్ రోడ్డు వరకు బీటీ రోడ్డు మంజూరు చేయించేందుకు కృషిచేసిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు నడుంపల్లి యాదగిరి, నిమ్మల స్వామి, మాజీ ఉప సర్పంచ్ ఎర్రమధ వెంకన్న, మాధగోని దేవలోకం, స్వామి, మాధగోని రుషిగౌడ్, భీమగోని ముత్యాలు, బోయపల్లి యాదయ్య, బోయపల్లి వెంకన్న, బోయపల్లి శంకర్, దొడ్డి నాగరాజు, జాల అంజయ్య, కొయ్యడి మధు తదితరులు ఉన్నారు.





బాల్య వివాహాల నిషేధం పై అవగాహన

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో శుక్రవారం పోషణ్ అభియాన్, బాల్య వివాహాల నిషేధం పై విద్యార్థులకు సీడీపీఓ ఉదయశ్రీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిషోర బాలికలు ప్రభుత్వం ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు.బాలికలను చదివిద్దాం-బాలికలను రక్షిద్దాం" అనే నినాదం తో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం,ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలిపారు. ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయత్నాలు చేయాలన్నారు. అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన ,హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులని పేర్కొన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 ,112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వెంకాయమ్మ, సీహెచ్‌ఓ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జ్యోస్న, శశిపుష్పలత, అంగన్వాడీ టీచర్లు వసుందర, కల్పన, మంగమ్మ, ఎల్లమ్మ, పుష్పమ్మ, ఏఎన్ఎం వెంకమ్మ, ఆశావర్కర్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో,వీడియో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షునిగా బొబ్బిలి రాజు

నవతెలంగాణ-కట్టంగూర్



ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ మండల నూతన కమిటీని శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ యూనియన్ సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కట్టంగూరు కు చెందిన వేముల బొబ్బిలి రాజు, ప్రధాన కార్యదర్శిగా గుడిసె రవి, కోశాధికారిగా కారింగ్ రవికుమార్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికలను యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి సభ్యులు నాగోజు వెంకటాచారి, వెల్మకంటి వెంకన్న, మేకల వీరాలాల్ లు పర్యవేక్షించారు. సమావేశంలో జిల్లా నాయకులు నక్క జానయ్య, గుమ్మడవెల్లి శ్రీనివాస్, జిల్లేపల్లి వెంకట్, వేణు, ఫొటోగ్రాఫర్లు సత్యనారాయణ చారి,సాయి కుమార్, యల్మకంటి శ్రీను,తుకారాం, సురేష్,కొండయ్య,చిన్న బాబు, శ్రీను,విక్టరీ,దాసరి సతీశ్,దాసరి రవి, కోటేష్ పాల్గొన్నారు.

నకిరేకల్ పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం స్థానిక పట్టణ పద్మశాలి సంఘం భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా మూడు దుడ్ల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా సామల గౌరయ్య, చిట్టిపోలు శివలింగం, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి యాదగిరి, సహాయ కార్యదర్శిగా గడ్డం ఉపేందర్, కోశాధికారిగా అలువాల నరేందర్, కార్యవర్గ సభ్యులుగా మిరియాల నరసయ్య, ముషం శ్రవణ్ కుమార్, రావిరాల నరసయ్య, పెండెం గణేష్, సంగి శెట్టి తిరుమలేశ, పెండెం యాదగిరి, చిట్టిపోలు శ్రీరంగం, సుంకి యాదగిరి, మూడుదుడ్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చిక్కు చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మూడు దుడ్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ పట్టణ పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.





ప్రజా ప్రభుత్వంతో.. నిరంకుశ పాలనకు చరమగీతం



- కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రాకతో బీఆర్ఎస్ పదేండ్ల నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడారని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక 44వ వార్డులోని రేషన్ దుకాణం వద్ద తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను ఆయన అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రజా ప్రభుత్వం రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తుందని, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు తమకు కేటాయించిన రేషన్ దుకాణాల వద్ద పత్రాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఇసర్ అహ్మద్, మన్సూర్ అహ్మద్,గాలి కృష్ణ,అక్కినేపల్లి సత్యనారాయణ, కందిబండ కోటేశ్వరరావు,మిట్టపల్లి రామకృష్ణ, ఆర్‌పిలు పద్మ, అంగన్వాడీ టీచర్ శ్యామల, వార్డు మహిళలు పాల్గొన్నారు.

గుంతలతో వాహనదారులు సతమతం

- గుడిబండ రోడ్డుపై అడుగడుగునా గుంటలే
- ఆర్ అండ్ బీ అధికారులు నిర్లక్ష్యం



నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణంలో ఉన్న మేళ్లచెరువు రోడ్డు గుంతల మయంగా మారింది. ఈ గుంతల వలన నిత్యం ఈ రోడ్డు గుండా వెళ్ళాలంటే నరకం చూస్తున్నారు. కోదాడ ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వల్లనే, ఎన్నో రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని, ప్రతి రోజూ ఈ రోడ్డు గుండానే సిమెంట్ లారీలు, మరియు స్కూల్ బస్సులు, ఆటోలు నిత్యం తిరుగుతూ రద్దీగా ఉంటుంది. అంతేకాదు ఈ రోడ్డు లో ఎటువంటి ప్రమాధసూచికలు లేకపోవడంతో, ఇక రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువగానే జరుగుతు ఉంటాయి. వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, అధికారులు త్వరగా చర్యలు తీసుకోని గుంతలు పూడ్చాలని వాహనదారులు కోరుకుంటున్నారు.

రోడ్డు పునర్నిర్మాణం చేపట్టాలని పాదయాత్ర



- జెండా ఊపి ప్రారంభించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రం నుండి తుంగతుర్తి మండల పరిధిలోని సంగెం వరకు గుంతల మయమైన రోడ్డును వెంటనే పునర్నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తుంగతుర్తి మండల పరిధిలోని సంగెం నుండి నూతనకల్ మండల కేంద్రం వరకు 10 కిలోమీటర్ల పాదయాత్రకు జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ సంవత్సరంనర క్రితం మండల కేంద్రం నుండి తిమ్మాపురం వరకు రోడ్డు మంజూరయిందని 3.48 కోట్ల నిధులతో రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపడుతామని శిలాఫలకం వేసి శంకుస్థాపన చేశారు. కానీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు మారినా రోడ్డు నిర్మాణం జరగక ప్రయాణికుల అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గుంటలను పూడిపించి వెంటనే పునర్నిర్మాణం చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈరోజు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తామని, మరో రోజు కలెక్టర్ కార్యాలయాన్ని కూడా ఈ గ్రామ ప్రజల మద్దతుతో ముట్టడి చేస్తామని అధికారులను హెచ్చరించారు. గుంతల మయమైన రోడ్డుతో వాహన చోధకులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికలకు ముందు శాసనసభ సభ్యులు మందుల సామేలుకు చిల్పకుంట్ల వెంకేపెళ్లి సంగెం ప్రజలు విన్నపించుకున్నారని గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలలో చిల్పకుంట్లలో సామెల్‌కి 23 వందల ఓట్లు పోలింగ్ ఐతే 1500కు పైగా ఓట్లు వేశారని 1040 ఓట్ల మెజార్టీని ఈ ఒక్క గ్రామమే అందించిందన్నారు. ఈ మెజార్టీ సాధించడానికి కారణం రోడ్డు మరమ్మతు హామీనేనని గుర్తు చేశారు. ఎన్నికల అనంతరం హామీలు విస్మరించడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా శాసనసభ సభ్యులు ప్రత్యేక కృషితో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. పాదయాత్ర అనంతరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు తహసిల్దార్ శ్రీనివాసరావుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కమిటీ సభ్యులు పులుసు సత్యం, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకట్ రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు పల్లా సుదర్శన్, ప్రజానాట్యమండలి ఆల్ ఇండియా నాయకులు గోపి, మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి సిఐటియు మండల కార్యదర్శి బొజ్జ శ్రీనివాస్, జిల్లా నాయకులు కల్లపల్లి భాస్కర్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చోడి మధుసూదన్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ తోణుకునూరు ఉప్పలయ్య, మండల నాయకులు అల్లిపురం సంజీవరెడ్డి బత్తుల జనార్ధన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి పులసరి వెంకట ముత్యం, సామ శ్యామ్ సుందర్ రెడ్డి , తొట్ల లింగయ్య బాణాల శివారెడ్డి ,ఉప్పల పరమేష్,, బత్తుల తిరుమలేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక సేవను అలవర్చుకోవాలి

- కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల



నవతెలంగాణ-కోదాడటౌన్

విద్యార్థులు చిన్ననాటి నుంచి సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకొని భవితరాలకు ఆదర్శంగా నిలవాలని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు వరద బాధితుల సహాయార్థం విద్యార్థులు సేకరించిన 20వేల రూపాయల విరాళాలతోటి పట్టణంలోని 13 వ వార్డు చెరువు కట్ట కింద గల లోతట్టు ప్రాంత వరద బాధిత పేదలకు బియ్యంతో పాటు14 రకాల నిత్యవసరాల సరుకులను పంపిణీ చేసి మాట్లాడారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సామాజిక సేవా దృక్పథం, మానవతా విలువలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు బాల్యం నుంచి సహాయ గుణాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, స్థానిక కౌన్సిలర్ లంకెల రమ నిరంజన్ రెడ్డి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య,ఖాజా, బడుగుల సైదులు, రామకృష్ణ, జానకి రామ్, ముక్తార్, పాండురంగ చారి, వేణు కుమార్,చిన్నప్ప,మీనాక్షి, పద్మావతి, కరుణ, రాణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

'ఆక్రమణ భూములను కాపాడాలి'



నవతెలంగాణ-మునగాల

ఆక్రమణకు గురైన దేవాలయాల భూములు కాపాడాలని సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరిం సత్యనారాయణ శుక్రవారం దేవాదాయ శాఖ అదనపు కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. మండల పరిధిలో అన్యా క్రాంతమైన దేవాలయాల భూములను స్వాధీన పరుచుకోవాలన్నారు. బహిరంగ వేలం ప్రక్రియ ద్వారా కౌలును ఏర్పాటు చేసి ఆల యాల అభివృద్ధికి కృషి చేయాల నుంచి సూచించారు.పురాతన దే వాలయాలకు పూర్వం వైభవం తెచ్చేందుకు దేవదాయ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయంలో అదనపు కమిషనర్ కృష్ణవేణి త్వరలో ఆక్రమణకు గురైన దేవాలయ భూములను గుర్తించి బహిరంగ వేలం ప్రక్రియ నిర్వహిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

నూతన తహసీల్దార్‌గా హరిప్రసాద్



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం నూతన తహసీల్దార్‌గా బాసెట్టి హరిప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జనగామ జిల్లా జాఫర్గడ్ మండలంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఆయన ప్రమోషన్‌పై తహసిల్దార్‌గా తిరుమలగిరి మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కులం, ఆదాయ ధ్రువపత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువచేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు.

చికెన్ సెంటర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మోత్కూర్ రోడ్డులో కాంగ్రెస్ నాయకులు సంకెపెల్లి రఘునందన్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.ఆర్ రెడ్డి ఫ్రెష్ చికెన్ సెంటర్‌ను శుక్రవారం మున్సిపల్ చైర్మెన్ శాగంటి అనసూయ రాములు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. చికెన్ సెంటర్ మంచి లాభాలతో ముందుకు కొనసాగాలని భగవంతుని కోరుకున్నారు. అనంతరం చికెన్ సెంటర్ యజమాని సంకేపల్లి రఘునందన్ రెడ్డి వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపులు ఐక్యంగా పోరాడాలి

- మున్నూరు కాపు అపెక్స్ కౌన్సిల్ ఖమ్మం జిల్లా ఇన్‌చార్జిగా ఆవుల రామారావు నియామకం

నవతెలంగాణ-కోదాడటౌన్

మున్నూరు కాపు అపెక్స్ కౌన్సిల్ ఖమ్మం జిల్లా కన్వీనర్‌గా కోదాడకు చెందిన ఆవుల రామారావు నియామకం అయ్యారు. శుక్రవారం హైదరాబాదులోని అపెక్స్ కౌన్సిల్ గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో జరిగిన సమావేశంలో అపెక్స్ కౌన్సిల్ కమిటీ సభ్యుల చేతుల మీదుగా ఆవుల రామారావు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్‌గా నియమించినందుకు గాను పెద్దలు వద్దిరాజు రవిచంద్ర, బి ప్రకాష్, శ్రీ విఠల్, జోగు రామన్న, పూటం పురుషోత్తమ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖమ్మం జిల్లా నుండి మున్నూరు కాపు కులస్తులను అధిక సంఖ్యలో గెలిపించుకొనుటకు కృషి చేస్తానని తనను ఖమ్మం జిల్లా కన్వీనర్‌గా నియమించినందుకు అపెక్స్ కమిటీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మునగాల

ఇటీవల మండల పరిధిలోని గణపవరం గ్రామానికి పగిళ్ళ మహేశ్వరి ఆరోగ్యంతో మృతి చెందగా.. శుక్రవారం మృతురాలి కుటుంబానికి బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సహాయం ఫౌండేషన్ చైర్మన్ పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మహేశ్వరిది చాలా బీద కుటుంబమని తెలిపారు. మహేశ్వరీ పౌష్టికాహార లోపంతో అనారోగ్యంతో మృతి చెందిందని గుర్తుచేశారు. మృతురాలికి తల్లిదండ్రులు చిన్న తనంలోనే చనిపోయారని చెప్పారు. ఇట్టి విషయాన్ని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోస్ వాణి శ్రీకాంత్ రాజ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారని తెలిపారు.

ఎస్‌జీఎఫ్ మండల స్థాయి సెలక్షన్స్

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక పటుత్వానికి దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ కూడా క్రీడలు ఆడాలన్నారు. ఈరోజు తాను బాల్యంలో ఆడిన ఆటలు గుర్తుకొస్తున్నాయని, తన చిన్ననాటి జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. క్రీడాకారులకు తాను ఎప్పుడు కూడా ప్రోత్సాహకరంగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ.శాంతయ్య ,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీను, రెండవ వార్డ్ కౌన్సిలర్ చిర్రబోయిన హనుమంతు,ఎమ్మార్వో హరిప్రసాద్, డిటి జాని మహమ్మద్, ఎస్సై వి.సురేష్, వివిధ పాఠశాల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా సైదులు



నవతెలంగాణ-మునగాల

సీపీఐ(ఎం) కొక్కిరేణి గ్రామ శాఖ కార్యదర్శిగా నందిగామ సైదులు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. శుక్రవారం పార్టీ గ్రామ శాఖ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి పాటు పడతానని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

87 కేసులలో రూ.1,88,200 జరిమానాలు

నవతెలంగాణ-హుజూర్నగర్

87 కేసులలో రూ.1,88200 జరిమానాలు విధిస్తూ హుజూర్నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ శుక్రవారం తీర్పులు చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 74 కేసులకు నిందితులకు జరిమానా విధించారు. అదేవిధంగా వివిధ కేసులలో నిందితు లైనా 13 మందికి జరిమానాలు విధిస్తూ తీర్పులను ఇచ్చారు జరిమానాలను ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని తీర్పులో న్యాయమూర్తి పేర్కొన్నారు.

క్రీడల్లో బాలికల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్నగర్ మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలలో పట్టణంలోని జెడ్‌పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు ఎ ా ం ి శ ా ల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్లాటీఫ్ ఫిజికల్ డైరెక్టర్ మర్ల జనార్ధన్ రెడ్డి తెలియజేశారు. సీనియర్ కబడ్డీ విభాగం నందు నందిని భార్గవి అనూష ఆశ్రిన్ సీనియర్ కోకో విభాగం నందు మహేశ్వరి రక్షిత జూనియర్ కబడ్డీ విభాగం నందు ప్రవల్లిక కోకో విభాగమునందు కోటేశ్వరి ప్రతిభ కనబరిచి బహుమతులను గెలుపొందారు అదేవిధంగా డివిజన్ స్థాయి పోటీలలో ప్రాతినిధ్యం వహించుటకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థినీలను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో అనూషకు సిల్వర్ మెడల్

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)



తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ లాంగ్ జంప్‌లో ఆత్మకూరు(ఎస్) మండలానికి చెందిన మేడి అనూష రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ బహుమతి అందుకుంది. శుక్రవారం హైదరాబాదులోని ఉప్పల్ స్టేడియంలో జరిగిన సబ్ జూనియర్ అండర్ 16 బాలికల అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌లో లాంగ్ జంప్ అనుష విజయం సాధించింది. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మేడి నాగయ్య కుమార్తె అనూష హైదరాబాద్ స్పోర్ట్స్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. తెలంగాణ రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌లో పాల్గొని లాంగ్ జంపులో సిల్వర్ బహుమతి అందుకుంది. అనూష ఎంపిక పట్ల పలువురు అభినదించారు.

పంచాయతీ సిబ్బందిపై వీధికుక్కలు దాడి

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

మండల పరిధిలోని బొప్పారం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వాటర్‌మెన్ ఎర్ర ఉప్పయ్య వీధి కుక్కల దాడిలో గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం. గ్రామానికి చెందిన ఉప్పయ్య రోజు మాదిరిగా వీధుల్లో నల్లాలకు నీళ్లు పెట్టేందుకు వెళుతుండగా వీధిలో ఉన్న కుక్క దాడి చేసింది. ఈ దాడిలో ఉప్పయ్య కుడి కాలుకు గాయాలయ్యాయి. కాయలైన ప్రేమ చికిత్సలతో సూర్యాపేటకు తరలించారు. ఒక నెలలోనే ఈ గ్రామంలో వీధి కుక్కల దాడిలో గాయపడ్డారు. ఇది కుక్కల స్వైర విహారంతో గ్రామాలు ఏ సమయంలో ఎవరిని కాటు వేస్తారని గ్రామస్తులు ఆందోళన కు గురవుతున్నారు. గ్రామ పంచాయతీ వెంటనే వీధి కుక్కల ఒక నివారణ కార్యక్రమం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మునగాల

అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కొక్కిరేణిలో పార్టీ గ్రామశాఖ మహాసభ రావులపెంట వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు ఎర్రజెండా పట్టుకుని ప్రజా ఉద్యమాలు నిర్మించిన చరిత్ర సీపీఐ(ఎం)కు మాత్రమే ఉందని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించిందన్నారు .కమ్యూనిష్టు పా ర్టీ వెట్టిని తుంచి, భూములు పంచి దొరల భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిందన్నారు. ప్రజా ఉద్యమాలు నిర్మించి బానిస విధానాన్ని బొందపెట్టి నాలుగు వేల మంది ప్రాణత్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని చెప్పారు. చరిత్ర తెలియని మతో న్మాదులు తెలంగాణ సాయుధ పోరాటానికి మతం రంగు పూసి ఆ పోరాటానికి హిందూ ముస్లిం పోరాటంగా మసి పూసి మారేడు కాయ చేసి విష ప్రచారం చేయడం వారి అవివేకమని విమర్శించారు. రానున్న కాలంలో క్షేత స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వంపై వత్తిడి తేవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వం ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేయాలని, రుణమాఫీ అందని రైతాంగానికి వెంటనే అందించాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువ కింద వున్న ఎత్తి పోతల పథకాలను ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎకరానికి 15 వేల రైతు భరోసా హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని కోరారు. అనంతరం సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం సీపీఎం గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా నందిగామ సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చందా చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు, నాయకులు బచ్చల కూర స్వరాజ్యం, రావుల పెంట బ్రహ్మం, వట్టేపు చిన్న సైదులు, నిడికొండ శంభయ్య, ముల్కలపల్లి సైదులు, హుస్సేన్, నాగరాజు, శ్రీను, నరేష్, రామ లింగం, అత్తార్ పాషా, ఝాన్సి, లక్ష్మీ, ఉమ, సావిత్రమ్మ, పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- జెడ్పీ సీఈఓ అప్పారావు



నవతెలంగాణ-చివ్వెంల

డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు తమ ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలని జెడ్పీ సీఈఓ అప్పారావు అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఐలాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్‌లో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడారు. పారిశు ధ్యం, పరిశుభ్రత విషయంలో జాగ్రత్తగా ఉండాలని గ్రామప్రజలకు వివరించారు. డెంగ్యూ, మలేరియా సీజనల్ జ్వరాలు రాకుండా ప్రజలు ప్రతి ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాలలో నీళ్ళు నిలువ లేకుండా చూసుకోవాలనిచెప్పారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలని సూచించారు. స్వచ్ఛత హి సేవ నినాదాలు గ్రామంలోని గోడలపై వాల్ పెయిటింగ్ రాపించారు. జరిగింది. గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బందికి సహకరించాలని, గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. హెల్త్ సబ్ సెంటర్ సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న పారిశు ధ్య కార్మికులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో డీపీవో నారాయణరెడ్డి, మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ సంతోష్ కుమార్, గ్రామ ప్రత్యేక అధికారి డీఈ శ్రీనివాస్, ఎస్ఏబీమ్ జిల్లా కన్సల్టెంట్ నరేందర్ రెడ్డి, సీఎచ్ఓ వెంకటేశ్వర్లు, సబ్ సెంటర్ డాక్టర్ కుసుమ, ఏపీఓ నాగయ్య, ఈసీ జ్యోతి, టీఏ రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు ఆకాంక్ష, పర్వీన్, ఫీల్డ్ అసిస్టెంట్లు లక్ష్మణ్, లాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అందగట్ల అనంత ప్రకాశ్

నవతెలంగాణ-పాలకీడు

రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ(ఎం) పాలకీడు మండల కార్యదర్శి అందగట్ల అనంత ప్రకాష్ డిమాండ్ చేశారు. ఒక్క మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. వంట గ్యాస్‌పై రూ.500 సబ్సిడీ పేదలందరికీ అందడం లేదని, రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని, తెల్ల రేషన్ కార్డు నిబంధన లేకుండా అందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వృద్ధాప్య పింఛన్లు రూ. 4000, వికలాంగులకు రూ. 6000, 57 సంవత్సరాల లోపల ఉన్నటువంటి పేద మహిళలకు ఇస్తామన్న 2500 ఏమయ్యా యని ప్రశ్నించారు. పేదరికంలో ఉండి ఉన్నత చదువులు చదువుకుంటున్న మహిళలకు ఇస్తామన్న స్కూటీ, రైతు బంధు పేరు మార్చి రైతు భరోసాగా చెబుతూ రైతులకు ఇస్తామన్న పెట్టుబడి సహాయం 15000 ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. అర్హులైన పేదలు తెల్ల రేషన్ కార్డు కొరకు అక్టోబర్ 2 నుండి దరఖాస్తు చేసుకోవాలని చెబుతున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో ప్రజల నుండి అన్ని అవసరాలకు ఒకే దరఖాస్తు స్వీకరించిందని గుర్తుచేశారు. ఆ దరఖాస్తులు ఏమయ్యాయని ప్రశ్నించారు. అర్హులందరికి డబల్ బెడ్ రూమ్‌లు కట్టిస్తామని, సొంత జాగా ఉంటే నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇస్తామన్న హామీ ఎక్కడ అమలు కాలేదు అన్నారు. ధరణి సమస్యలతో చిన్న సన్నకారు రైతులు, పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం కమిటీలు వేసింది తప్ప పది నెలలు కావస్తున్న పరిష్కారం చూపు లేదని గుర్తు చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలని హామీల అమలు విస్మరిస్తే కెసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్‌కు పట్టుతుందని హెచ్చరించారు.

ఉపాధ్యాయ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- టీపీటీఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ నరసింహారావు



నవతెలంగాణ-కోదాడటౌన్

ఉపాధ్యాయ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ (టీపీటీఎల్ఎఫ్) జిల్లా కన్వీనర్ నరసింహారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సిటీ టాలెంట్ శ్రీ స్కూల్ కెటియస్ పాఠశాలలో టీపీటీఎల్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రయివేటు విద్యాసంస్థల్లో సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రయివేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ గౌరవ సన్మానం చేయడం జరిగిందన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఉపాధ్యాయ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, వారికి గుర్తింపు కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేలా రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ టాలెంట్ , కే టి య స్ ప్రిన్సిపాల్ గోలి సైదయ్య సాయి ప్రిన్సిపాల్ తిప్పని నరేష్ కాసిం నరేష్ నాగమణి పిచ్చయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-రాజపేట



ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న కల్యాణ లక్ష్మి చెక్కులను, 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ ప్రొసీడింగ్‌లను రాజపేట మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదగిరిగుట్టలో అందజేశారు. రాజపేట మండలంలానికి మంజూ రైన 29 కల్యాణలక్ష్మీ పథకం చెక్కులను, మహలక్ష్మీ పథకం ద్వారా గ్యాస్ సిలిండర్ రూ. 500, లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజపేట తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో నాగవేణి, ఎంపీ ఓ కిషన్,కాంగ్రెస్ మండలఅధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిల్వేరు బాలరాజుగౌడ్, ఇంజ నరేష్, కళ్లెం పాండు, బల్లయాదేశ్, రఘునాథపురం అధ్యక్షులు రమేష్, నమిల కేదారి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వర్ బాలరాజుగౌడ్, మాడోత్ విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాదం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో గాంధీ పార్కులో ప్రతిష్ఠించిన వినాయకుని మండపం వద్ద శుక్రవారం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. కార్యక్రమానికి సింగిల్‌విండోచైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, శివాజీ యూత్ అధ్యక్షులు గుజ్జుల సురేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాడూరి శిరీషపరమేశ్, బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, కామిశెట్టి శైలజ, డాక్టర్ శ్వేతప్రియాంక-సుధీర్ దంపతులు, నాయకులు దండ అరుణ్‌కుమార్, మంచికంటి భాస్కర్‌గుప్త, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, ఉడుగు వెంకటేశ్‌గౌడ్, జక్కర్తి శేఖర్, దేపరాజు, ముత్యాల భూపాల్‌రెడ్డి, కాసుల వెంకటేశం, ఉష్కాగుల రమేశ్, దాచేపల్లి ప్రకాశ్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

జమిలీ ఎన్నికల విధానం రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-వలిగొండరూరల్



మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉన్నత స్థాయి కమిటీ దేశంలో ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడం వల్ల దేశ ఫెడరల్ విధానానికి విఘాతం కలుగుతుందని ,ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైనదని,దీనిని అందరూ వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. శుక్రవారం పులిగిల్ల గ్రామంలో ఆ పార్టీ నాయకులు కళ్లెం సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామశాఖ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చినబీజేపీ ప్రభుత్వం, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడం వల్ల దేశంలోని ఐక్యతకు, ఫెడరల్ స్ఫూర్తికి విగాథం కలిగే అవకాశాలు ఉన్నాయని, దీనివల్ల ఐదేండ్లు పరిపాలించాల్సిన ప్రభుత్వాలు రెండూ లేదా మూడు సంవత్సరాలు మాత్రమే అవసరమైతే ఒక సంవత్సరం మాత్రమే పదవికాలంలో ఉంటాయన్నారు.తద్వారా రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని విమర్శించారు. జమిలి ఎన్నికల విధానం ద్వారా ఆర్టికల్ 83, ఆర్టికల్ 172ను సవరించాల్సిన పరిస్థితి వస్తుందని రాజ్యాంగంలోని మార్పులకు బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమన్నారు.గతేడాది 10రాష్ట్రాల్లో ఎన్నిక జరిగినా మళ్లీ 2028 సంవత్సరంలో ఎన్నికలు జరిపించాల్సిన అవసరం వస్తుందన్నారు.అప్పుడు ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం అంతకంటే తక్కువ సమయకాలమే అధికారంలో ఉంటాయన్నారు.ముఖ్యంగా హిమాచల్‌ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, కర్ణాటక, త్రిపుర, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్ రాష్ట్రాలలోప ఈ పరిస్థితి ఉంటుందని సూచించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తుందన్నారు.దానిలో భాగమే జమిలి ఎన్నికల విధానమన్నారు. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి,మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకట్‌రెడ్డి, శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి,నాయకులు బుగ్గ ఐలయ్య, వరికుప్పలయాదయ్య, వేముల చంద్రయ్య,వరికుప్పల శంకరయ్య,ఫైళ్ల వీరారెడ్డి, వేముల ఆనంద్,వనం యాదయ్య,వేముల జైలు, కొమ్మిడి సత్తిరెడ్డి, వేముల అమరేందర్, మారబోయిన ముత్యాలు,వడ్డేమని మధు,వడ్లకొండ శంకరయ్య, వడ్డేమని రవి, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం



గ్రామపంచాయతీ ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవో రాజా త్రివిక్రమ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శాసనసభ ఎన్నికల ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకొని గ్రామపంచాయతీ ఓటరు జాబితా ప్రకటించినట్లు తెలిపారు.ఓటరు జాబితాలో తప్పులు ఉన్నాయని పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీమాలిని, అఖిలపక్ష నాయకులు ర్యాకల శ్రీశైలం, అన్నేమైన వెంకటేష్, బైస్ రాజేష్, పోలగొని వెంకటేష్‌గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నేడు యాదాద్రికి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాక

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుమిదిని రేపు 21న యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుంటారని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 21న శనివారం ఉదయం 6.00 గంటలకు వారు హైదరాబాద్ నుండి బయల్దేరి 7:45 గంటలకు యాదాద్రి పుణ్యక్షేత్రానికి చేరుకుంటారని, స్వామి వారి సేవలో పాల్గొన్న అనంతరం ఉదయం 11.00 గంటలకు తిరిగి హైదరాబాద్ బయల్దేరి వెళ్తారన్నారు.

'క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో శుక్రవారం ,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో 68వ పాఠశాలల క్రీడలలో భాగంగా, ఆలేరు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు.క్రీడలకు క్రీడా ఆలేరు మండల విద్యాధికారి జంగిటి కృష్ణ అధ్యక్షత వహించారు.ఎస్ఐ రజనీకర్ క్రీడలను ప్రారంభించారు. ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండిరాజుల శంకర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక వికాసానికి దోహదం చేస్తాయన్నారు.జిల్లా ,రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఆలేరుకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.మండలంలోని పాఠశాలల నుండి దాదాపుగా 500 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారని క్రీడల నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్‌టీఓ కట్టా శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ బెజ్జం బాలకృష్ణ బహుమతుల దాత బండిరాజుల శంకర్, మండలంలోని కొలనుపాక, కొల్లూరు, శారాజీపేట, గొలనుకొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





మహిళల భద్రతకు ప్రాధాన్యత కల్పించాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-తుర్కపల్లి

మహిళల భద్రతకు ప్రాధాన్యత కల్పించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.నేటి సమాజంలో మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, బాధితులకు న్యాయం జరగడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.నేటి సమాజంలో ఒంటరిగా ఆడపిల్లలు మహిళలు తిరిగే పరిస్థితి లేదన్నారు.మహిళల భద్రతకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నేటి పాలకులు ప్రజా సమస్యల్ని విస్మరించారని మహిళల భద్రత గాలికొదిలేశారన్నారు. మహిళలకు రక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేసి నిందితులకు శిక్షపడే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలని కోరారు.అనంతరం నూతన మండల సభ్యులను ఎన్నుకున్నారు.అధ్యక్ష, కార్యదర్శులుగా తూటి విజయ, ఆవుల కలమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ సభ్యులుగా భూక్యా లక్ష్మీ, అనిత,మాధవి ,సుమలత,పద్మ సత్తమ్మ పాల్గొన్నారు.

రైతులందరికీ రూ.2లక్షలు రుణమాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



ప్రభుత్వ విధివిధానాల ప్రకారం అర్హత ఉన్న రైతులకు నేటికీ రుణమాఫీ కాక అధికారుల చుట్టూ, బ్యాంకులో చుట్టూ తిరుగుతూఅనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేసినారు.శుక్రవారం మండలకేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోటా రామచంద్రారెడ్డి అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అమలులో మాత్రం ఇంకా రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం మందికి పైగా రైతులకు రుణమాఫీ అందలేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ రుణాలు 31 వేల కోట్ల రూపాయలు రైతులకు మాఫీ చేస్తామని ప్రకటించి బడ్జెట్‌లో రూ. 26 వేల కోట్లు కేటాయించి కేవలం17 వేల కోట్ల రూపాయలు మాఫీ చేశారని విమర్శించారు. ఇంకా 14 వేల కోట్ల రూపాయలు రైతాంగానికి మాఫీ చేయాల్సి ఉందన్నారు.అనేక రకాలుగా సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని రైతాంగానికి మాఫీ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు.రుణమాఫీ అయినటువంటి రైతులకు బ్యాంకర్ల ద్వారా వెంటనే కొత్త రుణాలు ఇప్పించే విధంగా జిల్లా లీడ్‌బ్యాంక్ అధికారి,కలెక్టర్ ప్రయత్నించాలని సూచించారు. రైతులకు మాఫీకి అన్ని రకాల అర్హతలు ఉన్న ఆధార్ కార్డులో తప్పులు ఉన్నాయని, బ్యాంకు రుణ ఖాతాలో తప్పులు ఉన్నాయని, వేరే వారికి ఆధార్ కార్డు లింక్ అయ్యిందని, కుటుంబంలో ఎక్కువగా ఉన్నారన్నారు. పాస్ పుస్తకంలో తప్పు ఉందని పలు రకాల సాంకేతిక కారణాలతో లక్షలాది మందికి రుణమాఫీ కాలేదని ,వీటన్నింటిని సరిచేసి రైతులను రుణవిముక్తులను చేయాలని సూచించారు. ఇప్పటికైనా వెంటనే రైతు భరోసాను కూడా అమలు చేయాలని డిమాండ్ చేసినారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, కలుకూరు భిక్షపతి, సిలువేరు లాలయ్య, పత్తి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్ విరువంటిమధుకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలకేంద్రంలో శుక్రవారం జనగామజిల్లా కొడువాటూరు సిద్దేశ్వరా స్వామి ఆలయంలో (సిద్దులాగుట్ట) జూనియర్ అసిస్టెంట్‌గ విధులు నిర్వహించి, పదవి విరమణ పొందిన విరువంటి మధును ఏఎస్సై లోకుంట్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో పూలమాలలేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలేటిఅజయ్,ఆలేటి బాలకిషన్, ఆలేటి మైసయ్య,ఆలేటి రమేష్,ఆలేటి రవి, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

- మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణకేంద్రంలోని 33, 34 వార్డుల యందు ఇంటింటికి పూల మొక్కలు పండ్ల మొక్కలను మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి 6 మొక్కలు చొప్పున పంపిణీ చేస్తామని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి మొక్కలను నాటాలని కోరారు.మొక్కల సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణకై కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోళ్ల దుర్గాభవాని మున్సిపల్ అధికారులు, సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన ట్రినిటీ విద్యార్థులు



నవతెలంగాణ-చౌటుప్పల్

ఈనెల 19న చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో పట్టణకేంద్రంలోని ట్రినిటీ పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శుక్రవారం జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, విద్యాసంస్థల చైర్మెన్ కేవీబీ.కృష్ణారావు అభినందించారు. జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు అండర్ 14 బాలికల ఖోఖో విభాగంలో ఎం.లోహిత, అండర్ 14 బాలుర విభాగంలో ఎన్.మణిశ్రీకర్, అండర్ 17 బాలుర విభాగంలో ఎన్.చరణ్, పి.వినీల్, కబడ్డీ అండర్ 14 బాలుర విభాగంలో జి.కౌశిక్, ఎస్.నర్సింహ, కె.మనోజ్, అండర్ 17 బాలుర విభాగంలో ఎస్.శ్రీహర్ష, జె.రజనీకాంత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మహేశ్, కిరణ్, వెంకటేశ్, కరుణాకర్, సుమతి, వినోద పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు భోజనం ప్లేట్స్ అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో ఈ నెల 12 వ తేది అయిల కరుణాకర్ అనారోగ్యం కారణంగా మృతి చెందగా, అతనితో కలిసి చదువుకున్న పదవ తరగతి2017-18 బ్యాచుకు చెందిన పూర్వ విద్యార్థులు, అదే గ్రామంలో చదువుకుంటున్న విద్యార్థులకు భోజనప్లేట్స్ జ్ఞాపకార్థంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కంతి విక్రమ్, సాయికుమార్, ఉదయ్ ,విక్రమ్, శ్రీకాంత్, ఉదయ్, కనకరాజు, గోపి, కళ్యాణ్‌చరణ్ , అనిల్‌కుమార్,ప్రశాంత్,రామ్ ,ఎలేందర్, నందిని , హేమలత, ప్రవళిక, సౌమ్య,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పోషణ్ అభియాన్ కార్యక్రమం

నవతెలంగాణ-బొమ్మలరామారం



పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మర్యాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ అన్నరున్నిసభేగం మాట్లాడారు.తల్లులకు పిల్లల పోషణ, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.పోషణమాసం ప్రాముఖ్యతపై వివరించారు.అనంతరం పిల్లలతో ప్రతిజ్ఞ చేపించి, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమితంగా ఉండాలని పిల్లల తల్లిదండ్రులతో, చేతులను శుభ్రం చేయించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెడ్లు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలోని షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహంలో విద్యార్థులు నిద్రపోవడానికి బెడ్లు లేక ఇబ్బంది పడుతుండగా రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థులకు పరుపులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్, హాస్టల్ వార్డెన్ ఆర్.శైలజ, కాంగ్రెస్ నాయకులు ఎంఎస్ విజయకుమార్, కట్టెగుమ్మల సాగర్‌రెడ్డి, ఎగ్గిడి శ్రీశైలం, కందగట్ల నరేందర్, వల్లెపు ఉప్పలయ్య, పోరల్లసతీష్,మల్లెల శ్రీకాంత్, అంగిడి ఆంజనేయులు, జట్ట సిద్ధులు, జూకంటి సంపత్, కలకుంట్ల లోకేష్, కొన్నె మల్లేష్, ఆలేటి పాండు, వల్లపుకుమార్, యాదగిరి,శ్రీను,రవి తదితరులు పాల్గొన్నారు.

చిరు పంటల పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి, తుర్కపల్లి, మోటకొండూరు, మోత్కూరు మండలంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి చిరుసంచుల పంటలను దక్షిణ తెలంగాణ మండల వ్యవసాయ సహా సహాయ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.మల్లారెడ్డి యాదాద్రి జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు అనిల్‌కుమార్, కే.మమత లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అధిక సాంద్రత పత్తి సాగు పంటలు, వర్షాభావం వల్ల ఆలస్యంగా నాట్లు వేసిన వరి పొలాల్లో పాటించాల్సిన జాగ్రత్తలను సూచించారు. వాతావరణ సూచనల ప్రకారం ఎరువులు , కలుపు యాజమాన్యాన్ని చేపట్టాలని సూచించారు. సకాలంలో చీడ పీడలను గుర్తించి సస్యరక్షణ చేపట్టినట్లైతే తక్కువ ఖర్చుతో పంటను చీడ పీడల బెడద నుండి కాపాడవచ్చని సూచించారు.

గణేషుని మండపం వద్ద అన్నప్రసాద వితరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం మంతపురి గ్రామంలోని 2వ గల్లిలో, గణేషుని మండపం వద్ద గురువారం రాత్రి ప్రత్యేక పూజలతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 2వ గల్లి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బండారిప్రసాద్, పేరపు స్వామి, సిద్దులు,శివ, కోరుటూరి సిద్దులు, భిక్షపతి,చందు,సమ్మేశ్వర్,ప్రశాంత్,శ్రీకాంత్,ఉదయ్,పల్లె ఉదయ్, గుమ్మడి శ్రీను,సాయి,విజయ్,కర్రే రాజు,మక్కల పరుశరాములు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మార్కెట్ డైరెక్టర్ సత్యంకు శాలువాతో సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం ఆర్యవైశ్య భవనంలో, ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వద్ద సముద్రాల సత్యంను శాలువాతో ఘనంగా సన్మానించారు. అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపునూరు వీరేశం, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు అయిత వెంకటేష్, సంఘం సీనియర్ నాయకులు సిహెచ్ ప్రకాష్, గందె అంజయ్య ,తాటికొండ ఉపేందర్ ,సిహెచ్ రాజేశ్వర్ ,మురారి శెట్టి వెంకటేష్ ,ములుగు అమర్, సముద్రాల రవి ,బెలిదే వెంకటయ్య, మంచన మల్లేశం పాల్గొన్నారు.

బచ్చుల్‌గూడాలో పోషణ్ మహాకార్యక్రమం

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని గంధమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని బచ్చుల్ గూడలో శుక్రవారం పోషణ్ మహా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీఓ రేకల స్వరాజ్యం మాట్లాడారు.గర్భవతులందరూ అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఆరు నెలలు నిండిన ప్రతి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని తప్పకుండా అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రాహుల్, ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయారాణి, ఏఎన్ఎం పద్మ,ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు,తల్లులు పాల్గొన్నారు.



నేడు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రాక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఆలేరు పట్టణంలో విగ్రహానికి నివాళులర్పించేందుకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఉదయం 11 గంటలకు రానున్నారు. అనంతరం వైఎస్ఎన్,మైనారిటీ ఫంక్షన్‌హాల్‌లో కల్యాణలక్ష్మీ,షాదీముబారక్, చేనేత చేయూత చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు అందజేయనున్నారు.

కిశోర బాలికలు, గర్భిణులు బాలింతలకు అందించే ప్రోత్సాహకం ఒక వరం

నవతెలంగాణ-రాజపేట

పోషణ మాసంలో భాగంగా రాజాపేట సెక్టార్‌లోని నెమల గ్రామంలో శుక్రవారం మహాసభను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు . రాజాపేట సూపర్వైజర్ రమణ అధ్యక్షతన తల్లుల, కిశోర బాలికల సమావేశం ఏర్పాటు చేసి నేటి కిషోర బాలికలే రేపటి తల్లులని, కిశోర ప్రాయం నుంచే మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కాన్పు అయిన అరగంటలోపే ముర్రుపాలు తప్పనిసరిగా బిడ్డకు పట్టించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ ,శోభారాణి , తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు. అదేవిధంగా రాజాపేట సెక్టర్ లోని వివిధ గ్రామాలలో శుక్రవారం మహాసభలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,తల్లులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు జీరాక్స్ మిషన్ అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని మర్యాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2015-2016 సంవత్సర పదో తరగతి విద్యార్థులు పాఠశాలలో జీరాక్స్ మిషన్ లేక విద్యార్థులు జిరాక్స్ సెంటర్‌కు వెళ్లి ఇబ్బంది పడుతున్నారన్న విష యం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మలజ్యోతికి నూతన జీరాక్స్, ప్రింటర్ మిషన్‌ను అంద జేశారు.ఈ కార్యక్రమంలో పాములపర్తి నరేష్‌చారి, చీర గణేష్ ఉచ్చింతల ప్రవీణ్ కుమార్, జూపల్లి అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు, పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం

నవతెలంగాణ-రాజపేట

తపస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నామని్న తపస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి భాస్కర్‌రెడ్డి తెలిపారు.తపస్ సభ్యులు రాజాపేట మండలంలోని జెడ్పీహెచ్ఎస్, యూపీఎస్‌పీఎస్ పాఠశాలలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజాపేట మండలంలో తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమానికి ఉపాధ్యాయుల నుండి విశేష స్పందన లభించిం దన్నారు. ఈ కార్యక్ర మంలో మండల ప్రధానకార్యదర్శి పున్న సత్యానంద్,జిల్లా ఉపాధ్యక్షులు పలుగుల రాజు, సంఘం సభ్యులు నాందేవ్, మోహన్ కుమార్, వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఈ పాస్ పోర్టల్ నందు వికలాంగ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అర్హులైన వికలాంగ విద్యార్థిని విద్యార్థులు తమ తమ దరఖాస్తులను 2024-25 సంవత్సరానికి గాను, నూతన, రెన్యువల్ దరఖాస్తు చేసుకునే వారు ఈ పాస్ పోర్టల్ వెబ్సైట్ http:/telanganepass.cgg.gov.in నందు ఆన్లైన్ ద్వారా స్కాలర్షిప్ పొందుటకు తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకుని రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వికలాంగ విద్యార్థిని విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలన్నారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కోసం ఓపెనింగ్ పోర్టల్ సెప్టెంబర్ 1, 2024 నుంచి 31 డిసెంబర్ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

జిల్లా స్థాయిలో సన్ షైన్ విద్యార్థికి ప్రథమ స్థానం

నవతెలంగాణ-చండూరు



జిల్లా స్థాయిలో నిర్వహించిన అడోలసెన్స్ ఎడ్యుకేషన్ పోస్టర్ మేళా పోటీలో స్థానిక సన్ షైన్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కడారి శరణ్య పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు ఆ స్కూల్ కరెస్పాండెంట్ కోడి వెంకన్న తెలిపారు. శుక్రవారం విద్యార్థినికి జిల్లా జడ్జి రామచంద్రయ్య మెమోంటో, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలను చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తున్నందుకు గాను పాఠశాల యజమాన్యాన్ని మెచ్చుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్నకి, సంబంధిత ఉపాధ్యాయుడు రవికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.. ఈ సందర్భంగా కరస్పాండ్ కోడి వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచడం ద్వారా భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని పొందవచ్చున్నారు.

ఆరోగ్య మిత్రలను ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య
- కొనసాగుతున్న 3వరోజు సమ్మె

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య మిత్రలను ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆరోగ్యశ్రీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ముందు జరుగుతున్న సమ్మె మూడవరోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య మిత్రల సమస్యలు పరిష్కరించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కి, ఆర్థిక శాఖ మంత్రికి, ప్రిన్సిపల్ సెక్రెటరీకి వినతి పత్రాలు ఇచ్చిన సందర్భంలో సానుకూలంగా స్పందించి జీవో నెంబర్ 60 ప్రకారం 22,750 వేతనం చెల్లించమని సీఈవో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హామీ తప్ప అమలుకు నోచుకో పోవడంతో ఆగస్టు 6న ప్రభుత్వానికి, ట్రస్ట్ కు సమ్మె నోటీస్ ఇచ్చామని తెలిపారు. ప్రభుత్వం సమ్మె నోటీసుకు ఎలాంటి స్పందన లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ఈ నెల 18 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్లామన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు ఆహ్వానించి ఆరోగ్య మిత్రల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డీపీఓ క్యాడర్ కల్పించి తక్షణమే 22 ,750 వేతనం అమలు చేయాలని అవుట్సోర్సింగ్ ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి ఆరోగ్యశ్రీ ట్రస్ట్ నేరుగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, సీనియారిటీ ప్రకారం ఆరోగ్య మిత్రలకు ప్రమోషన్స్ ఇవ్వాలని, పీహెచ్సీల్లో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రలను తిరిగి పీహెచ్సిలలో నియమించాలని, విధి నిర్వహణలో మరణించిన ఆరోగ్య మిత్రలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సమ్మె చేస్తున్న ఆరోగ్య మిత్రుల చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సలివోజు సైదాచారి, ఆరోగ్య మిత్ర యూనియన్ జిల్లా అధ్యక్షులు గోలి నాగరాజు, కార్యదర్శి బూరుగు సైదులు, రాష్ట్రకమిటీ సభ్యులు నరేష్, లింగస్వామి, గోవింద రెడ్డి, ఆరోగ్యమిత్రలు భోజ్యా నాయక్, రవి,మల్లయ్య, శేకర్, వేణు, రాధ, ఇందిర, మధుసూదన్, వరలక్ష్మి, సంతోష, రోజా పాల్గొన్నారు.

వీరవెల్లిలో పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, దక్షిణ తెలంగాణ మండల వ్యవసాయ సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.మల్లారెడ్డి, యాదాద్రి శాస్త్రవేత్తలు డాక్టర్ బి. అనిల్కుమార్, కే.మమతలతో కలిసి, చిరు పంటలను, అధిక సాంద్రత ప్రత్తి సాగు పంటలను, మరియు ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి జిల్లా వారి క్షేత్ర ప్రదర్శనలను, ప్రదర్శనా క్షేత్రాలను పరిశీలించారు.వర్షాభావం వల్ల ఆలస్యంగా నాట్లు వేసిన వరి పొలాల్లో తగిన జాగ్రత్తలను సూచించారు.వాతావరణ సూచనల ప్రకారం ఎరువులు , కలుపు యాజమాన్యాన్ని చేపట్టాలని సూచించారు. సకాలంలో చీడ పీడలను గుర్తించి సస్యరక్షణ చేపట్టినట్లైతే తక్కువఖర్చుతో పంటను చీడ పీడల బెడద నుండి కాపాడవచ్చని సూచించారు.ఈ క్షేత్ర సందర్శనలో వీరవెల్లి గ్రామ అభ్యుదయ రైతులు కంచి మల్లయ్య, మాజీ ఎంపీటీసీ కంచి లలిత పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

ఎస్సై మహేంద్రనాథ్

నవతెలంగాణ-నూతనకల్

గ్రామాలలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై మహేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మీర్యాలలో ఇటీవల నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న 10 మందిని తహసీల్దార్ ముందు లక్ష రూపాయల పూచికత్తుపై బైండ్ ఓవర్ చేయడం జరిగిందని తెలిపారు. పాత కక్షలు గానీ, మరే ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎటువంటి వారినైనా ఉపేక్షించేది లేదు, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం హెచ్చరించారు, ప్రజలందరూ పండగలైనా, మరే ఇతర కార్యక్రమం అయినా ప్రశాంతంగా జరుపుకోవాలి, ఎవరైతే ప్రజా శాంతికి విఘాతం కలిగిస్తారో వారిపై నిఘా ఉంటుంది. తెలిపారు.

ఎస్ఎల్బీసీ, డిండి ఎత్తిపోతల పథకాన్ని సత్వరమే పూర్తి చేయాలని వినతి

నవతెలంగాణ-దేవరకొండ

ఫ్లోరైడ్ కరువు పీడిత ప్రాంతాలైన నల్లగొండ జిల్లాకు దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతూ సీపీఐ జిల్లా సమితి బృందం శుక్రవారం ఎస్-ఎల్బీసీ టన్నెల్ వద్ద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు ఒక్క అంగుళం కూడా పని జరగలేదని తెలిపారు. ,మునుగోడు ,దేవరకొండ నియోజకవర్గలకు సాగు, తాగునీరందించే డిండి ఎత్తిపోతల పథకాన్ని పర్యావరణ అనుమతులు తీసుకొని పూర్తి చేయాలని కోరారు.

సీపీఐ ప్రతినిధి బృందంను పలకరించిన భట్టి

సీపీఐజాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం,మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు బృందాన్ని చూసిన భట్టి విక్రమార్క వెంటనే తన కాన్వాయిని ఆపి వారిని పలకరించారు. ఎస్ఎల్బీసీ, నక్కలగండి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి సీపీఐ నాయకుల అనుభవాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనోద్దీన్, తూం బుచ్చి రెడ్డి, శ్రీరామదాసు కనకాచారి, దేపా సుదర్శన్ రెడ్డి, ఉప్పునూతల వెంకటయ్య,తిప్పర్తి విజేందర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లమల్ల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలికి ఆశ్రయం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలో వృద్ధురాలు వెంట్రుప్రగడ అంజమ్మ బిచ్చమెత్తుతూ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఉంటున్నది. స్థానిక అంగన్వాడి టీచర్ మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ టోల్ ఫ్రీ నెంబర్14567 సమాచారం అందించారు.వెంటనే జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి ఆదేశాల మేరకు మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి నకిరేకల్ కు చేరుకొని ఆ వృద్ధురాలు వివరాలను సేకరించారు. ఆమె దీనస్థితిని అర్థం చేసుకొని స్థానిక పోలీస్, అంగన్వాడీ, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల సహకారంతో సూర్యాపేటలోని అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రయం కల్పించారు. ఈ కార్యక్రమంలో భీమనపల్లి శ్రీకాంత్, కానిస్టేబుల్ సుదర్శన్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ సునీల్ పాల్గొన్నారు.

స్తంభించిన మీసేవ కేంద్రాలు-సర్టిఫికెట్ల కోసం వెతలు

నవతెలంగాణ-మిర్యాలగూడటౌన్

రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల్లో పది రోజులుగా సేవలు స్తంభించిపోయాయి. దీంతో ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలు, ఉద్యోగాల కోసం దరఖాస్తు చేయాల్సిన వారికి సకాలంలో సర్టిఫికెట్లు లభించక తీవ్రంగా నష్టపోతున్నారు.డాటా కేంద్రంలో సాంకేతిక లోపం నష్టపోతున్న విద్యార్థులు, ఉద్యోగార్థులు మీసేవ కేంద్రాల్లో పది రోజులుగా సేవలు స్తంభించిపోయాయి. దీంతో ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలు, ఉద్యోగాల కోసం దరఖాస్తు చేయాల్సిన వారికి సకాలంలో సర్టిఫికెట్లు లభించక తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్ర డాటా సెంటర్లో సాంకేతిక సమస్య కారణంగా ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు చెప్తున్నారు. డిజిటల్ తెలంగాణలో భాగంగా వివిధ రకాల ప్రభుత్వ సేవలను మీసేవ, ఈసేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్నది. 38 ప్రభుత్వ శాఖలకు చెందిన 200 వరకు సేవలు 2,856 మీసేవ కేంద్రాల ద్వారా అందుబాటులో ఉన్నాయి. ఇందులో రెవెన్యూశాఖ నుంచి విద్యార్థులు, ఉద్యోగార్థులు పొందాల్సిన కులం, ఆదాయం, ఈడబ్ల్యూఎస్ తదితర సర్టిఫికెట్లు అతి ప్రధానమైనవి. ప్రస్తుతం పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎంట్రన్స్ ఎగ్జామ్స్ జరుగుతున్నాయి. డిగ్రీ పూర్తిచేసినవారు వివిధ ప్రవేశ పరీక్షలకు హాజరు కావాలన్నా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఇవి ఎంతో అవసరం. ఉదాహరణకు, వచ్చే ఏడాది ఎంబీఏలో ప్రవేశాల కోసం ఐసెట్ ఎంట్రన్స్ పరీక్ష కోసం పొడిగించిన గడువు కూడా ఈ నెల 20తో పూర్తవుతుంది. అలాగే, ఈ ఏడాది ఎంబీఏ ప్రవేశాల గడువు కూడా ఇటీవలే పూర్తయింది. ఆర్ఆర్బీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నుంచి వెలువడే పలు నోటిఫికేషన్లు, వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల అప్రెంటిషిప్ గడువు కూడా ఈ మధ్యనే ముగిసింది. కులం, ఆదా యం తదితర సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకుంటే వారికి ఫీజుల్లో రాయితీ లభించడమే కాకుండా ప్రవేశాల్లో కొంత కోటా వర్తిస్తుంది. పది రోజులుగా మీసేవ కేంద్రాల్లో సేవలు నిలిచిపోవడంతో వీటికి దరఖాస్తు చేసుకున్న వేలాదిమంది అభ్యర్థులు నష్టపోయారు. విద్యార్థులు ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకుండా పోయింది.

కిషోర బాలికలు రక్తహీనతను నివారించుకోవాలి



నవతెలంగాణ-చండూరు

కిషోర బాలికలు రక్తహీనతను నివారించుకోవడానికి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారి లావణ్య, ఏసీడీపీఓ వెంకటమ్మ , లు అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బోడంగిపర్తి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో మహిళలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. బుధవారం వారు హాజరై మాట్లాడుతూ కిషోర బాలికలు రక్తహీనతను నివారించుకునే విదంగా ఆకుకూరలు, పండ్లు, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు.18 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహాలు చేసుకోవాలని, బాల్యవివాహాలు చేసుకోవద్దని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే పోషకాహారాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, ఆకు కూరలు పండ్లు పిండిపదార్థాలు ఉండేలా చూసుకుంటే ఐరన్ లోపం నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యాదమ్మ లు, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బస్వాపురంలో సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిర్క సురేష్రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి మాటూరి అనిల్గౌడ్, నాగు వినోద్కుమార్, బూత్ అధ్యక్షులు దూసరి గణేష్గౌడ్, సీనియర్ నాయకులు క్యాసాని శ్రీనివాస్, నల్లమస కుమార్ ,కడారి వెంకటేష్, దుర్గపతి శ్రీనివాస్, గుండ్లకుమార్, మచ్చ విష్ణు, మాటూరు ఆంజనేయులు,రసాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లోనూ బీసీలకు అన్యాయం

బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంతుల రామ్మూర్తిగౌడ్

నవతెలంగాణ-నూతనకల్

75 ఏండ్లుగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీసీలకు అన్ని రంగాల్లో తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారే తప్ప ఈ సమాజంలో దేశ సంపదలో హక్కుదారులుగా చూడడం లేదని బీసీలకు అన్ని రంగాలలో న్యాయం జరగాలని బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంతుల రామ్మూర్తిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో 60 శాతం జనాభా ఉన్న బీసీలకు ఒక్క ఎమ్మెల్యే ఉండడడం సిగ్గు చేటని, ఒకే ఇంట్లో ఇద్దరిద్దరు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉండడం ఇది అగ్రకులాల కుట్రపూరిత రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ఇకనైన బీసీలు మేలుకోవాలని, ఈ రాజ్యం, ఈ పదవులు, ఈ బడ్జెట్లో సగం హక్కుదారులము మనం అని తెలుసుకోవాలని రామ్మూర్తిగౌడ్ హితువు పలికారు. ఒక బీసీకి ఒక్కసారి ఏం ఆశించకుండా ఓటు వేసి గెలుపించుకుంటే ఐదు ఏండ్లు నిర్భయంగా ప్రశ్నించి పనులు చేయించుకోవచ్చని, అదే చిల్లరకు ఆశ పడి ఓటు వేస్తే మనం వాళ్లకు భయపడి వాళ్ళు చెప్పినట్లు వినాల్సివస్తుందని, కాబట్టి ఇలాంటి విలువైన అంశాలు గురించి త్వరలో మండల కేంద్రంలో బీసీల మేలుకొలుపు సభ ని నిర్వ హిస్తామని దానికి మండలంలో ఉన్న ప్రతి బీసీ బిడ్డ కుల సంఘాలు ,కవులు కళాకారులు, మేధావులు సహకరించాలని బీసీ సమాజానికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి పసుల అశోక్ యాదవ్, సాంస్కృతిక విభాగం సెక్రటరీ గుర్రం యాదగిరిగౌడ్, నాయకులు మల్లేష్ చిర్ర శ్రీనాథ్, ఆంజనేయులు, రాజు, లింగయ్య, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించి ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయితీకార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించుకుంటే నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని వారికి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకురాలు మంత్రాల మంగమ్మ, గ్రామ పంచాయతీ వర్కర్ మండల అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, వెంకన్న, అంజయ్య యాదయ్య, జానమ్మ, మరియమ్మ, లాలయ్య, పరమేష్, హిమం, జానయ్య, పోకల రాములు, వెంకన్న, సైదులు, అర్జయ్య, కల్పన, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

వతెలంగాణ-రాజపేట



ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఆనవాయితీగా వస్తున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏడాది ఎంపికైన మండల స్థాయి 11 మంది ఉత్తమ ఉపాధ్యాయులను, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు శిరోమణి లను ఎంఈఓ జంగిటి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మీనాక్షి ఫంక్షన్హాల్ లో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఉత్తమ గురువులకు శాలువా, జ్ఞాపిక, పూలమాలలతో సన్మానం చేసి వారి సేవలను కొనియాడారు. రాజపేట బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధా నోపాధ్యాయురాలు బి. మంజుల, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ టీచర్ ఏ. మాధవి లత, చల్లూరు ఉన్నత పాఠశాల పిడి కే. వరలక్ష్మి, పాముకుంట ఉన్నత పాఠశాల గణిత స్కూల్ అసిస్టెంట్ టీచర్ డి. గణేష్, రఘునాథపురం ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సోషల్ టీచర్ కే సత్యనారాయణ, దూది వెంకటాపురం ఉన్నత పాఠశాల బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్ టీచర్ ఆర్. రవీందర్, రాజపేట ప్రాథమిక పాఠశాల టీచర్ నమిల శ్రీమతి, సోమవారం ప్రాథమిక పాఠశాల టీచర్ ఏ. అమృత, నేమిల ప్రాథమిక పాఠశాల టీచర్ ఎండి అబ్దుల్ అఖి, కుర్రారం ప్రాథమిక పాఠశాల టీచర్ ఈ. సౌజన్య, బొందుగుల ప్రాథమిక పాఠశాల టీచర్ కే. రజిత లను సన్మానించారు.కార్యక్రమానికి ముందు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ఆరంభించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నారు.

ఎఫ్సీఐ ఉద్యోగులకు నేత్ర పరీక్షలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వారు ఎఫ్సీఐ సంస్థ ప్రాంగణంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఉద్యోగులు, సఫాయి కార్మికులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఏజీఎం డాక్టర్ రాఘవేంద్ర సింగ్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, స్వచ్ఛత హి సేవ వంటి కార్యక్రమాల ద్వారా భారత ప్రభుత్వం బహిరంగ స్వచ్ఛత పై మాత్రమే కాక, శారీరక ఆరోగ్యం పైన కూడా దృష్టి పెట్టేలా ప్రోత్సహిస్తోందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు కె ఎన్ కె ప్రసాద్, రఘుపతి, రవి కుమార్, రాజేష్, జయ కుమార్, పట్నాయక్, సెక్షన్ ఉద్యోగులు సతీష్ రెడ్డి , అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పోలే రమా శంకర్ కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చండూరు



మండలంలోని పుల్లెంల గ్రామానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ బీవీఫ్ నాయకులు రమా శంకర్ ఇటీవల ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబానికి భరోసాగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, రాష్ట్ర కార్యదర్శి భువనగిరి కంటెస్టెడ్ ఎంపీ అయితరాజు అభయేందర్, దశదిన కర్మ రోజు ఆ పార్టీ నాయకులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. రమా శంకర్ సేవలను గుర్తుచేస్తూ ఆయన మరణం బహుజన్ సమాజ్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. శంకర్ కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును అందజేయడంతో పాటు అన్ని విధాలుగా ఆ కుటుంబానికి బహుజన సమాజ్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు,ఇన్చార్జి లు పంబాల అనిల్,నేరెళ్ళ ప్రభుదాస్,ఏర్పుల అర్జున్, గ్యారా మల్లేష్, చాంద్ పాషా,సుభాష్ చంద్రబోస్,లలిత,గీత గణేష్,సామ్రాట్ కిరణ్,మాణిక్యం,శంకర్,శివ,వెంకటేశం,రాజు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-చిట్యాల



పట్టణ కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ లోని ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్ను శుక్రవారం పాల్ రెడ్డి ఫౌండేషన్ సహ కారంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కరుణాకర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, మధుమతి ,కే శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్, సైదులు, ప్రసన్న ,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతను పాటించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



బడికి వచ్చేటటువంటి విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎప్ప టికప్పుడు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిం చాలని డాక్టర్ ఉషారాణి అన్నారు. శుక్రవారం కొండ మల్లేపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా 600 మంది పైగా విద్యార్థులకు రక్త పరీక్షలు చేసి విద్యార్థులను పరీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజన్ వ్యాధులు సోగకుండా ప్రతి విద్యార్థి కూడా మంచి నాణ్యతతో కూడినటువంటి పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఆహారం తీసుకునే సమయంలో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సురక్షితమైనటువంటి మంచినీరుని తాగాలని దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు నాయక్, డాక్టర్. రసూల్, సిడిపిఓ ఉదయ, సూపర్వైజర్లు రాణి, మంజుల, యాదగిరి, లలిత, ఆశా వర్కర్లు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

డాన్బోస్కో జూనియర్ కళాశాలను సందర్శించిన డీఐఈఓ

నవతెలంగాణ- చండూరు

స్థానిక డాన్ బోస్కో జూనియర్ కళాశాలను శుక్రవారం డీఐఈఓ దస్రు నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాన్ బోస్కో విశాలమైన స్థలంలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడమైందని, అనుభవజ్ఞులైన , అంకిత భావం గల అధ్యాపకులతో సేవా దృక్పథంతో, ఫాదర్స్ ఆధ్వర్యంలో కార్పొరేట్ స్థాయిలో విద్యను గ్రామీణ స్థాయిలో విద్యార్థులకు విద్యను అందిస్తుందని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్య విద్యార్థి దశలో కీలకమైందన్నారు. చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలనికోరారు. అనంతరం ఆయన్ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ బాల శౌరి రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | సెప్టెంబర్ 21, 2024 | www.navatelangana.com

డ్రగ్స్ నిర్మూలనపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-మద్దిరాల

గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై మండల కేంద్రంలో శుక్రవారం ఎస్సై వీరన్న ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు డ్రగ్స్‌కు మత్తు పానీయాలకు గంజాయికి అలవాటు పడి యువత భవిష్యత్తును ఆగం చేసుకుంటుందని యువకులు మంచిగా చదివి ఎలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా పేరు ప్రతిష్ఠలు గాంచి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని డ్రగ్స్ గంజాయి మహమ్మారిని పారదోలాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, ఎల్లు శివారెడ్డి, లింగన్న మల్లారెడ్డి, గ్రామస్తులు ,మహిళలు ,యువకులు పాల్గొన్నారు.



లడ్డూ వేలం రూ. 26,116

నవతెలంగాణ-మద్దిరాల

రాయల్ కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించబడ్డ వినాయకుని శోభయాత్రలో భాగంగా జరిగిన నవరాత్రులుగా పూజలు అందుకున్న వినాయకుని 20 కేజీల లడ్డు ప్రసాదం వేలం పాటలో లడ్డు 26,116 రూపాయలకు నలమాస పుల్లయ్య దక్కించుకున్నారు. అదేవిధంగా వినాయకుని వస్త్రాలైన పట్టుపంచెలను 3,516 రూపాయలకు గజ్జి ఉపేందర్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు నెల్లుట్ల నవీన్, సాగర్, నటరాజు, ఉప్పలయ్య, గణేషు, శివ, ఉమేష్, మహేష్, కరుణాకర్ లింగేషు, సైదులు, అశోక్ పాల్గొన్నారు.



సేయింట్ థామస్ స్కూల్ ఘటన పై సమగ్ర విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం వెల్మగూడెం గ్రామంలో ఉన్న సేయింట్ థామస్ స్కూల్లో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు.శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్దవూర మండలం వెల్మ గూడెం లో ఉన్న సెయింట్ థామస్ పాఠశాలలో విద్యార్థినిలు వాష్ రూమ్ వెళితే ఫోటోలు తీస్తున్నారన్న విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని మండల విద్యాశాఖ అధికారి కి వినతి పత్రం ఇవ్వడం అందించి మాట్లాడారు. ఈ ప్రైవేట్ పాఠశాల క్రిస్టియన్ మిషనరీ వాళ్ళ సంబంధించినదని యజమాన్యం అందుబాటులో లేకపోవడంతో సంవత్సరానికి ఒక ప్రిన్సిపాల్ మారడంతో ఈ యొక్క ప్రైవేట్ పాఠశాలలో కొంతమంది ఉపాధ్యాయుల మధ్యన వర్గపోరు తో ఇలాంటి వార్తలు క్రియేట్ చేసి పిల్లలను ఈ విధంగా చెప్పాలంటూ కొంతమంది ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రలోభపెట్టినట్లు చెప్పారని అన్నారు. కావున ఈ యొక్క ఘటనపై పోలీసు యంత్రాంగం విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి వస్తావాలు తెలపవలసిన అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులకు మనోధైర్యం కల్పించాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉందని అన్నారు. ఈ యొక్క ప్రైవేట్ పాఠశాలలకు అడ్డగోలు అనుమతులు ఇస్తూ అడ్మినిస్ట్రేటివ్ లేకుండా విద్యాసంస్థలు నడుపుతున్నారని అన్నారు. పాఠశాలలో గత మూడు సంవత్సరాలుగా నలుగురు ప్రిన్సిపాల్స్ మారారని అన్నారు.సరైన పద్ధతిలో నడపకుండా దొడ్డి దారిలో నడుపుతూ విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను రోడ్డున పడేస్తున్న యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తా ఉందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వేలాది రూపాయలు ఫీజులు కట్టి చదివిస్తుంటే కొంతమంది ప్రైవేట్ ఉపాధ్యాయులు పనిగట్టుకొని ఇలా చేయడం దుర్మార్గమన్నారు. ఇట్టి విషయంపై పోలీసు యంత్రాంగా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యా సంస్థలకు పర్మిషన్లు ఇచ్చేటప్పుడు కొన్ని వాస్తవ పరిణామాలను గమనించి పర్యవేక్షణలోకి తీసుకొని పర్మిషన్ ఇవ్వాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉందని అన్నారు.భవిష్యత్తులో ఇలాంటి విషయాలు పునరావతమైతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, విద్యార్థి తల్లిదండ్రులు గోపాల్, నాగరాజు, రామస్వామి కోటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



వరదల వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం వరదల వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణం సాయంగా రూ.10 వేల కోట్లను ప్రత్యేక ప్యాకేజీగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి ఏవో సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీవినీ ఎరుగని రీతిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా భారీ వరదల వలన పంట పొలాలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30 వేలు, ఇండ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రూ.50 వేలు నష్ట పరిహారం అందించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులు ఎకరానికి రూ.25 వేల చొప్పున, ఇసుక మేట వేసిన రైతులకు అదనంగా రూ.10 వేలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లవుల రాములు, అనంతుల మల్లేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు, మేకల శ్రీనివాస్, ఎల్లంల యాదగిరి, ధూళిపాల ధనంజయ నాయుడు, కంబాల శీను, బద్దం కృష్ణారెడ్డి మండవ వెంకటేశ్వర్లు, ఎస్కే లత్తు, దేవర మల్లేశ్వరి, బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు ,జిల్లా కౌన్సిల్ సభ్యులు రేమిడాల రాజు, ఏ ఐ టి యు సి నాయకులు జడ శ్రీనివాస్, దంతాల రాంబాబు, ఖమ్మంపాటి రాము, తొట్ల ప్రభాకర్ రేగట్టి లింగయ్య, ప్రభాకర్, ఎండి పాషా, మహిళా నాయకురాలు లక్ష్మీ, కోటమ్మ , జానయ్య పాల్గొన్నారు.



జర్నలిస్టుల సంక్షేమానికి టీఎస్‌జేఏ నిత్యం పోరాటం

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి జర్నలిస్టు సంక్షేమం కోసం అహర్నిశలు పోరాటం చేసేది తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ మాత్రమే అని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నవంబర్ 25న హైదరాబాదులో నిర్వహించబోయే రాష్ట్ర మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుఆదల చేసి మాట్లాడారు. వర్కింగ్‌లో ఉన్న ప్రతి జర్నలిస్టు సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర మహాసభను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు, రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలుకల చిరంజీవి, ఉమ్మడి నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి సైదయ్య, సూర్యాపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యాతాకుల మధుసూదన్, చివ్వెంల మండలం అధ్యక్షుడు చందుపట్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

జమిలీ ఎన్నికల విధానం సరి కాదు : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైనది కాదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో వారు మాటా ్లడుతూ 2029 నుండి ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రం క్యాబినెట్ ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలు అన్ని జమిలి ఎన్నికలు సరైంది కాదని చెప్తున్నా మోడీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. ప్రతిపక్షాలను కాదని కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైనదికాదన్నారు. దేశంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక అల్లాడుతుంటే రైతుల గురించి చర్చించి రైతు మద్దతు ధర చట్టం తీసుకురావాల్సింది పోయి జమిలీఎన్నికల విధానాన్ని ముందుకు తీసుకువచ్చి దేశ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న, దండు రవి, అర్ధం శీను, దండు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసన్మానం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పెద్దగూడెం గ్రామపంచాయతీ జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బయోసైన్స్ ఉపాధ్యా యులు మారం రవీందర్,గణితశాస్త్ర ఉపాధ్యాయులు దాసరాజు మధులు ఈనెల 18 వ తేదీన నియోజకవర్గ స్థాయి ఉత్తమ అవార్డు అనుముల మండలం హాలియా మున్సిపాలిటీలో ని పంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో నాగార్జున సాగర్ ఎంఎల్ఏ కుందూరు జయవీర్ రెడ్డి చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా శుక్రవారం పెద్దగూడెం జెడ్పీ హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల లో ప్రధానో పాధ్యాయులు ఉమ్మడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రేపాల అశోక్, శ్రీనివాస్ రెడ్డి,అరుణ, చంద్రకళ, క్రాఫ్ట్ టీచర్ అరుణ, విద్యార్థులు వారిని ఘన సన్మానం చేశారు.



సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వేణుగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-మఠంపల్లి

తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని శుక్రవారం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, మైండ్ పవర్‌లో ప్రపంచ రికార్డు గ్రహీత, రచయిత తాటికొండ వేణుగోపాల్ రెడ్డి కలిశారు. ప్రముఖ రచయిత జర్నలిస్ట్ విజయార్కెతో కలిసి రాసిన పీస్ ఆఫ్ మైండ్, బీ కాన్ఫిడెంట్, బీ పాజిటివ్ పుస్తకాలు అందించారు. తాము రాస్తున్న ఒకే ఒక్కడు పుస్తకం గురించి వేణుగోపాల్‌రెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు.



పశువైద్యశాలలో కుక్కకు అరుదైన శస్త్ర చికిత్స

- కుక్క పొదుగులో మూడు కిలోల కణతుల తొలగింపు

నవతెలంగాణ-కోదాడరూరల్

కుక్కకి అరుదైన శస్త్రచికిత్స చేసిన ఘటన పట్టణంలోని స్థానిక పశువైద్యశాలలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణ నివాసి జూలూరు కృష్ణ పెంపుడు శునకం గత కొన్నాళ్లుగా పొదుగుకి కణతులై రోజురోజుకూ పెరిగి పొదుగు అంతటా వ్యాపించి ఒకవైపు కణితి పగిలి రక్తం కారుతూ నొప్పులతో విపరీతంగా బాధపడుతుండగా ప్రాంతీయ పశు వైద్యశాలలో చూపించారు. ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య శునకాన్ని పరిశీలించి ఇప్పటికే పొదుగు అంతా వ్యాపించిన కణితులు ఆలస్యం చేయకూడదని శస్త్ర చికిత్స తక్షణ అవసరంగా గుర్తించి కుక్కల శస్త్ర చికిత్సలో నుపుణులైన అసిస్టెంట్ డైరెక్టర్ డా. రూపకుమార్‌ని పిలిపించి మూడుగంటల పాటు శ్రమించి కుక్కకి శస్త్ర చికిత్స నిర్వహించి విజయవంతంగా మూడుకిలోలు ఉన్న కణుతులను తొలగించి కుక్కికి జీవితాన్ని పొడిగించారు. శస్త్రచిత్స అనంతరం యజమాని, కుటుంబ సభ్యులు అమితానందంతో తమ నేస్తాన్ని చూసుకొని సంతోషించారు. శస్త్రచికిత్సలో సిబ్బంది రాజు, చంద్రకళ, ప్రశాంత్ పాల్గొన్నారు.



ముగిసిన రాజపేట మండలస్థాయి క్రీడోత్సవాలు

- ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లాస్థాయికి ఎంపిక
- దాత గౌటె లక్ష్మణ్‌కు సత్కారంతో కృతజ్ఞతలు

నవతెలంగాణ-రాజపేట

పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన రాజపేట మండల స్థాయి క్రీడోత్సవాలు శుక్రవారం ముగిశాయి. రాజపేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో రెండవ రోజు వివిధ పాఠశాలల బాలుర ఖోఖో,వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ విభాగాలలో పోటీపడి పాల్గొన్నారు. తమ ప్రతిభను కనబరిచారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు సట్టు జయంత అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.14 నుంచి 17 సంవత్సరాల లోపు బాలురు ఈ క్రీడలలో పాల్గొన్నారు. మొదటగా ఇట్టి 68వ, ఎస్‌జీఎఫ్ రాజపేట మండల స్థాయి టోర్నమెంటు పురస్కరించుకొని ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎంఈఓ జంగిటి కృష్ణ సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ జంగిటి కృష్ణ, పి. మధు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి ఆశాభేగం వ్యవహరించగా మండల్ నోడల్ ఆఫీసర్ చందా రమేష్, రఘునాథపురం ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్, చల్లూరు ప్రధానోపాధ్యాయురాలు వసంత, బేగంపేట హెచ్ఎం శోభ, సోమవారం హెచ్ఎం శ్రీనివాసులు, నమిల హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, సింగారం ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి, పారుపల్లి హెచ్ఎం శశికుమార్, బొందుగుల హెచ్ఎం ప్రభాకర్, కురారం ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, రాజపేట బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు మంజుల, కార్యక్రమానికి భోజనాలు అందిస్తున్న దాత గౌటే లక్ష్మణ్, అన్ని పాఠశాలల పీడీలు పాల్గొని మాట్లాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లాస్థాయికి ఎంపిక చేశారు.భోజన దాతలు గౌటి లక్ష్మణ్ సంధిలా భాస్కర్ గౌడ్‌లను, బహుమతి దాతలు ఆరుట్ల సుశీలకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. సత్కరించారు. దాతల ప్రోత్సహం ఎంతో గొప్పదని వారు ప్రశంసించారు ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రెటరీ బెజ్జం బాలకృష్ణ,జనరల్ సెక్రెటరీ కృష్ణమూర్తి, మధుసూదన్, బొందుగుల పీడీఐలోని శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



బీసీ కులగణన చేయాలని ధర్నా

నవతెలంగాణ-దేవరకొండ

బీసీ సమగ్ర కుల గణన చేసి, జనాభా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ,సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బీసీ జన కుల గణన కులాల వారిగా సమగ్ర కులగనన చేసి జనాభా ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాల నుంచి విద్యార్థుల యొక్క ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా పాలకులు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. నిరుపేద విద్యార్థు లైనటువంటి ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ అన్ని వర్గాల విద్యార్థులకు చదువుకోవడానికి ఆటంకం ఏర్పడే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ప్రైవేటు కళాశాల యజమానాలు అధ్యాపకులకు జీతాలు లేకపోవడం వల్లనా ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ప్రభుత్వం ఆలోచించి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని యెడల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చొల్లేటి భాస్కరాచారి, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి అంకం చంద్రమౌళి, కొండ లలిత, గౌరోజు బ్రహ్మాచారి, తూటుపల్లి శ్రీనివాసులు,బొమ్మిడి వెంకటయ్య,కోటేశ్వర్,వనం బుచ్చయ్య, ముసిని వీరయ్య, ప్రైవేట్ కాలేజీ యజమానాలు, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


దేవరకొండలో..

నల్గొండ కలెక్టరేట్ : ఎన్నికల ముందు ముఖ్యమంత్రి కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌కు సంబంధించి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో కలసి 42 శాతం అమలు చేస్తామని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ ఎన్నికలకు వెళతామని ఇచ్చిన మాట ప్రకారం స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీఆర్ఓ రాజ్యలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్నకుమార్, యాదవ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి అలివేణి యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, వల్ల కీర్తి శ్రీనివాస్, చెరుపల్లి ముత్యాలు, గజ్జి అజయ్ యాదవ్,మల్ల బోయిన సతీష్ కుమార్,గద్దె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండలో..

పుట్టిన ప్రతి బిడ్డకూ తల్లి పాలు పట్టించాలి

నవతెలంగాణ-చండూరు

పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు 6 నెలలోపు వరకు కచ్చితంగా పట్టించాలని సూపర్వైజర్ యాదమ్మలు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రం అంగడిపేట గ్రామంలో అంగన్వాడి సెంటర్‌లో పోషకాహార మాస ఉత్సవాల సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. లోకల్‌లో దొరికే ఆకుకూరలు,కూరగాయల గురించి వాటిలో ఉండే పోషక విలువల గురించి వివరించారు. గర్భిణీ స్త్రీలు, తల్లులు, బాలింతలు ఆహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు, ఐసిపిఎస్ అధికారి రాము, ప్రధానోపాధ్యాయులు, ఆయాలు పాల్గొన్నారు.

ఉభయ దేవాలయాల ట్రస్ట్‌కు రూ.75116 లు విరాళం

నవతెలంగాణ-చండూరు

శ్రీ మార్కండేశ్వర, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాల అభివృద్ధి కోసం గుంటి విశ్వనాథం జ్ఞాపకార్థం వారి భార్య వజ్రమ్మ, కుమారుడు గుంటి నరేందర్, అశ్విని 75116 లు విరాళంగా ఉభయ దేవాలయాల ట్రస్ట్ కమిటీకి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు పులిపాటి ప్రసన్న, చండూరు మున్సిపల్ కౌన్సిలర్ గుంటి వెంకటేశం, గుంటి రామలింగం, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు రాపోలు సత్యనారాయణ ,ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు , ప్రచార కార్యదర్శి చిట్టిప్రోలు వెంకటేశం, కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు తిరందాసు శ్రీనివాసులు, కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశం, ఏలే శ్రీనివాసులు, గుర్రం రాము, తదితరులు పాల్గొన్నారు.

'పొట్టి శ్రీరాములు పేరు యథావిధిగా ఉంచాలి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయామ్ పేరు మార్చి ,సురవరం ప్రతాపరెడ్డి పేరు మీద చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపునూరు వీరేశం డిమాండ్ చేశారు. నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, మండల కేంద్రంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్‌కు వినతిపత్రం అందజేశారు.సురవరం ప్రతాపరెడ్డి పేరు మీద కొత్తగా ఏర్పాటయ్యే విద్యాలయానికి పేరు పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపు నూరి వీరేశం,పట్టణ అధ్యక్షుడు అయిత వెంకటేష్ ,సంఘ సభ్యులు సిహెచ్ ప్రకాష్, గందె అంజయ్య, తాటికొండ ఉపేందర్ ,బెలిదే వెంకటయ్య, సముద్రాల భిక్షపతి,సముద్రాల సత్యం, మంచన మల్లేశం, మురారి శెట్టి వెంకటేష్, సిహెచ్ రాజేశ్వర్,సముద్రాల రవి తదితరులు పాల్గొన్నారు.



బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో గౌడ సంఘం కార్యాలయం ఆవరణలో గౌడసంఘం నాయకులు బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహం ఏర్పాటుకు శుక్రవారం ఆలేరు కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు, సీపీఐ నాయకులు స్థలాన్ని పరిశీలించారు.విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాటు కొరకు సంఘం నాయకులు మొరిగాడి బొందయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, ఘనగాని శంకర్‌గౌడ్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు సత్తయ్య, మొరిగాడి బాలరాజు, దుడల రమేష్, దూడలలింగం, దూడలచంద్రమౌళి, సీస సత్తయ్య, వెంకటేశ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నిధులు విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు తాము నిధుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఆర్థిక ఇబ్బందులపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్య ఆంజనేయ ప్రసాద్‌కు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు గ్రామపంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ పంచాయతీలలో ఖర్చుల కొరకు సొంత నిధులు వెచ్చించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ హరిత, గ్రామ పంచాయతీల సెక్రెటరీలు సీహెచ్.రామకృష్ణ, గనగాని శశికాంత్, పంచాయతీ కార్యదర్శులు, అధ్యక్షులు ఉన్నారు.



యాదయ్య ఆశయాలను సాధిస్తాం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఉడుత యాదయ్య ఆశయాలు సాధిస్తామని సీఐటీయూ మండల కన్వీనర్ రాచకొండ కృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో నిర్వహించిన యాదయ్య 17వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు.యాదయ్య ఎర్రజెండ చేతబట్టి మచ్చలేని కార్యకర్తగా పార్టీ సిద్ధాంతాలకు లోబడి పని చేశారన్నారు.ఎర్ర జెండాపై ఉన్న ప్రజల ఆదర అభిమానాలను చూసి ఓర్వలేని శత్రుముకలను ప్రజా ద్రోహులను నిలువరించడంలో యాదయ్య పాత్ర ముఖ్య మైందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం నాయకులు ఉడత గాలయ్య,సీనియర్ నాయకులు కొమ్ము మల్లేశం,రొమ్ముల మల్లయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కారును ఢీకొట్టి వ్యక్తి మృతి

నవతెలంగాణ-పెద్దవూర

కారును ఢీ కొట్టి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన జానపాటి లక్ష్మయ్య (42) వ్యవసాయం, హెూటల్ నడువు కుంటూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. శుక్రవారం ఉదయం పెద్దవూర నుండి హాలియా వైపు బైకుపై వెళ్తుండగా లింగంపల్లి గ్రామ శివారులోకి వెళ్లేసరికి ముందు వెళ్తున్న లారీని ఓవర్ టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న కారును ఢీ కొట్టాడు. దీంతో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లో నిమ్స్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. మృతునికి భార్య శైలజ ఇద్దరు అమ్మాయిలు వున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

